SIMUI TANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ప్రముఖ మాసపత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

కాఫీని ప్రేమించేవారికి ఒక వరప్రసాదం-
సిరిటోన్
ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!
ఈ ఉత్తమ ఆహార పానీయం మీలోనికి ఇతర సుగంధాలతో సిరిటోన్ (కాఫీ) సంతరించబడింది.
సిరిటోన్ పుష్కలమైన కోకోతో కూడ లభిస్తున్నది.

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 152

విజయవాడ, సోమవారం 2—9—1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

తూర్పు ఇరాన్‌లో 2 సార్లు తీవ్ర భూకంపం: వేలాది మంది అదృశ్యం

250 మృతదేహాలు లభ్యం: 100 గ్రామాలు నేలమట్టం

సూయజ్ కాల్వవద్ద ఉద్రిక్తత

అరబ్ సైన్యాల అప్రమత్తత

కైరో, సెప్టెంబరు 1 — అయిదు రోజుల క్రితం ఇజ్రేల్ ఆక్రమిత ఇస్మాలియా సమీపంలో ఇద్దరు ఇజ్రేలీ సైనికుల మృతిని పురస్కరించుకొని సూయజు కాల్వ పొడవునా ఉద్రిక్తత పెరగడంతో సమైక్య అరబ్ రిపబ్లిక్ సాయుధ దళాలను సర్వసన్నద్ధం చేయడం జరిగింది.

సమైక్య అరబ్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా ఇజ్రేల్ ప్రతీకారచర్య తీసుకొనవచ్చునని వార్తలు రావడంతో అరబ్ రిపబ్లిక్ సైనికుల సెలవులను రద్దుచేశారు.

ఈజిప్టు సైనికులు పుంచిన మందుగుండు పాతర కారణంగా తమ సైనికుల మరణించారని ఇజ్రేల్ ఆరోపించింది. అయితే ఈ సంఘటనను గురించి తమకేమి తెలియదని సమితి పరిశీలకుడు జనరల్ ఆడబుల్‌కు అరబ్ రిపబ్లిక్ అధికారులు వివరించారు.

—:o:—

చెక్ బ్యాంకు నుంచి బంగారం తరలింపు

బెర్లిన్, సెప్టెంబర్ 1 — చెకోస్లొవాకియా స్టేట్ బ్యాంకునుంచి బంగారం, ఇతర విలువైన వస్తువులను వార్సాకూటం ఆక్రమిత సేనలు తరలిస్తున్నట్టు ఆరోపించబడింది.

చెక్ స్టేట్‌బ్యాంకునుంచి 50 కి.గ్రాముల బంగారం తొలగింది, సోవియట్ యూనియన్‌కు తరలించినట్టు ఇక్కడ చెకోస్లొవాకియా వార్తాలవారు పేర్కొన్నారు. ఈ బంగారం ప్రభుత్వం వద్ద చెక్ ప్రజలచే డిపాజిట్ చేయబడినది. ఈ బంగారం కాక వివిధ బ్యాంకుల నుంచి 500 కోట్ల క్రవున్సు విలువగల నిధులను ఆక్రమిత దళాల అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు ఈ వర్గాలవారు చెప్పారు. (నాఫెన్)

నష్టాలు పూర్తిగా తెలియనిస్థితి

టెహరాన్, సెప్టెంబర్ 1: తూర్పు ఇరాన్‌లోని ఖొరాసాన్ రాష్ట్రంలో కొత్తగా నిర్మించబడిన పదిహేను ప్రాంతాలు శనివారంనాడు సంభవించిన తీవ్ర భూకంపంలో ధ్వంసమైపోయాయి. ఈ ప్రాంతాలలో వుండే 30, 35 వేల జనాభాలో మూడు వేల మంది ప్రజలు కనిపించడంలేదని నేటి తెల్లవారుఝామున ప్రకటించబడింది.

అయితే యీ భూకంపంవల్ల ఆరువేలమందికి పైగా మరణించివుంటారని నేటి వార్తాపత్రికలు ప్రచురించాయి.

ఇరాన్ ఈశాన్య ప్రాంతంలోని రెండు పట్టణాలలోనేడువాలా తీవ్రమైన భూకంపం వచ్చింది. గత 24 గంటలలోను వేలాది మంది ప్రజలు మరణించి ఉంటారని భయపడుతున్నారు.

బిర్‌జాండ్, టోర్బాట్‌హేద్రే పట్టణాలకు అపరిమితమైన నష్టం సంభవించింది.

బిర్‌జాండ్ టెలిగ్రాఫ్ ఆఫీసునుంచి, టెహరాన్ రాజధానికి ఈ విధంగా సందేశం వచ్చింది. "నా కాళ్లకింద భూమి కంపిస్తోంది. నా చేతులు వణుకుతున్నాయి. కమ్యూనికేషన్ లన్నీ చెడిపోతున్నాయి"

ఆ తర్వాత నిశ్శబ్దం.

నిన్న 250 మంది చనిపోయినట్లు తెలిసిందని అనధికారవార్తలు అందాయి. కాని భూకంపం వచ్చిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్న కొద్దీ మరణించినవారి సంఖ్య పెరిగినట్లుటోర్బాట్‌హేద్రే నుంచి రెండవసారి సమాచారం అందింది.

సహాయ కార్యలు సాగిస్తున్నవారు ఈవరకే 250 మృత దేహాలను వెలికి తీశారు. 1962 లో సంభవించిన భూకంపం కన్నా నిన్న సంభవించినది తీవ్రతరమైనది. అప్పటి భూకంపంలో ఇరాన్‌లో 12 వేలమందికిపైగా మరణించారు.

భూకంపానికి గురి అయిన ప్రాంతంలో ధ్వంసం అయిన ప్రాంతాలు దూరదూరంగా వున్నందువల్ల వాటిని చేరడం కష్టం గనుక మృతుల సంఖ్యను అంచనా వేయడానికి అధికారులు నిరాకరించారు. అయితే మృతుల తుది సంఖ్య చాలా ఎక్కువగా వుంటుందని వారు భావిస్తున్నారు.

పదార్థరూపకమైన నష్టం కూడా విశేషంగా జరిగింది.

బాధిత ప్రాంతాలకు విమానాల్లో ఆహారం, మందులు చేరవేయబడుతున్నాయి. సహాయ దళాలు హుటాహుటీన పంపబడుతున్నాయి.

కొండమయంగా వుండే 750 చదరపు మైళ్ళ ప్రాంతం భూకంపానికి గురిఅయింది. కొన్నిచోట్ల భూమి ఒకటినుంచి 3 నిముషాల వరకు కంపించిందని, భవనాలు బీటలు విచ్చడం, మట్టి గుడిసెలు ధ్వంసం కావడం జరిగిందని అధికారుల ప్రకటన తెలిపింది.

గృహాలు కోల్పోయిన వేలాది ప్రజలు గూరాలు, ఆహారం కోసం ఎదురుచూస్తూ, ఆరుబయట ఉంటున్నారు. బాధిత ప్రాంతాలకు వైద్య బృందాలు కూడా పంపబడ్డాయి.

కఖఫ్ పట్టణం చుట్టుపట్ల ప్రాంతాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి.

సేనలు, పోలీసులు 250 మంది మృతదేహాలను వెలికితీసినవని, యింకా శిథిలాలలో శవాల కోసం త్రవ్వకం సాగుతూనే వున్నదని, బతికినవారు తమవారి కోసం ఆక్రందనలతో వెదుక్కొంటున్నారని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

యు. ఎస్. ఐ. వార్తా సంస్థ యిలా తెలియజేస్తున్నది: సుమారు నూరు పట్టణాలు, గ్రామాలు భూకంపం తాకిడికి గురైనాయి. పురుషులలో అధిక సంఖ్యాకులు పొలాలలోను, పిల్లలు వీధుల్లో ఆడుకుంటూన వున్న సమయంలో భూకంపం సంభవించిందని అధికారులు చెప్పారు.

కఖఫ్ దాదాపు వెంటనే ధ్వంసమైపోయింది.

బాధితుల సహాయ కార్యక్రమానికి ఇరాన్ చక్రవర్తి, రాణి స్వయంగా నాయకత్వం వహించారు.

రాష్ట్రంలో నూలు నిల్వలు

కొనుగోలుకు రూ. 15 లక్షలు మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: రాష్ట్రంలోని జౌళిమిల్లులలో నిల్వవుండిపోయిన నూలును అప్పిక్కు చేసేతి సహకార సంఘాలు కొనుగోలుచేయుటకువీలుగా, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం రు 15 లక్షలు ఋణం మంజూరు చేసింది

ఎన్నికల కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1—జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలను ఎన్నికల కమిషన్ నేడొక ప్రకటనలో పేర్కొన్నది. పార్టీలను, వీటి ఎన్నికల చిహ్నాలను ఎన్నికల కమిషన్ గుర్తించినట్లు ప్రకటించింది.



మంగళగిరిలో జరిగిన ఆంధ్ర ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ సభలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి శ్రీ కె. కె. షా. వేదికపైన శ్రీమతి జమున, మంత్రులు శ్రీ సత్యనారాయణరావు, నారాయణరెడ్డి, పద్మశ్రీ ఎన్. టి. రామారావు, హాస్య నటుడు శ్రీ పద్మనాభం ప్రభృతులను చూడవచ్చు.

ఇరాన్‌కు పశ్చిమ రాజ్యాలబలం పెంపు

అమెరికా ప్రకటన: నాటో సైనికకూటం దేశాల ప్రతినిధులతో చర్చలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 1: చెకోస్లొవాకియాలో సోవియట్ సైన్యాల ప్రవేశం యూరప్ సైనిక భద్రతా స్వరూపాన్ని మార్చివేసినదనీ, అందువల్ల ఎక్కువ రాజ్య సైనిక కూటాలు తమ రక్షణ విషయంలో నూతన దృక్పథాన్ని అవలంబించవలసి వున్నదని అమెరికా నిన్న పేర్కొన్నది.

ఉత్తర అట్లాంటిక్ కూటమి దేశాల రాయబారుల సమావేశానంతరం అమెరికా విదేశాంగశాఖ విడుదల చేసిన ప్రకటనలో పై విధంగా పేర్కొన్నది. తూర్పుయూరోపియన్ దేశాలపై రష్యా ఇంకా దండయాత్ర జరిపే అవకాశాలను గురించి అధ్యక్షుడు జాన్సన్ హెచ్చరిక చేసిన అనంతరం ఈ సమావేశం జరిగింది.

అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ మొన్న రాత్రి సోవియట్ రాయబారి అంటోలీ డాబ్రినిన్‌తో సమావేశం జరిపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి బర్నీ చెప్పారు. 50 నిముషాలపాటు జరిగిన ఈ సమావేశం వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు. అయితే చెకోస్లొవాకియాలో జరిపిన విధంగా తూర్పు యూరప్‌లో మరో చోట రష్యా ఆక్రమణ సమర్థనానికి వ్యతిరేకంగా జాన్సన్ వ్యక్తం చేసిన భావాలను శ్రీ రస్క్ సోవియట్ రాయబారికి అందజేసినట్లు తెలుస్తున్నది.

విదేశాంగ శాఖ ప్రకటన పూర్తి పాఠమిది: "చెకోస్లొవాకియాలోకి వార్సా కూటం దేశాల సేనలు ప్రవేశించడం ఆ దేశం ఆక్రమణను అని కొనసాగించడం యూరప్‌లో సైనిక పరిస్థితిని తారుమారు చేసినది.

"యథాపూర్వ పరిస్థితిలో మార్పుకలిగింది. యుద్ధానంతరం మున్నెన్నడూ లేనంత పెద్ద ఎత్తున సోవియట్ సేనలు ప్రస్తుతం మధ్య యూరప్‌లో వున్నవి.

"చెకోస్లొవాకియా సైనిక ఆక్రమణ వల్ల రెండవ ప్రపంచ యుద్ధానంతరం సోవియట్ సేనలులేని ప్రాంతంలోకి సేనలు ప్రవేశించినవి.

"వార్సాకూటం సేనలు త్వరలో ఉపసంహరింపబడతాయనే హామీ లేదు. యూరప్‌లో ప్రాక్పశ్చిమ దేశాల సైనిక పరిస్థితిలోమార్పు అమెరికా, దాని మిత్ర దేశాల భద్రతకు ప్రభావమైనది. అందువల్ల ఈ సంఘటనలను పురస్కరించుకొని సమస్త భద్రతకు ప్రస్తుత పరిస్థితి దాని ప్రభావాలను గురించి మిత్ర దేశాలతో మేము సంప్రతిస్తున్నాము

చెక్-పశ్చిమ జర్మనీ సరిహద్దుల్లో రాకపోకలు

మ్యూనిచ్, సెప్టెంబర్ 1 — ఇది ఇలా వుండగా చెకోస్లొవాకియా—పశ్చిమ జర్మనీ సరిహద్దుల్లో రాకపోకలను సోవియట్ సరిహద్దులు భద్రపరచే సిబ్బంది నిన్న నిలిపివేశారు.

తూర్పు బవేరియాలో వున్న ఫిచ్‌టెల్‌గెబిర్గ్, రైన్‌డ్, ఫస్ట్ ఇగ్నార్ ప్రదేశాలలో సోవియట్ సరిహద్దు బృందాల అధికారులు సంప్రదింపుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే సోవియట్ అధికారులు ప్రస్తుతం చెకోస్లొవాకియా సరిహద్దు అధికారులతో జరిపిన సమావేశాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. యూరోపియన్ సంఘటనలు, సమస్యలపై విదేశీ రాయబారులు సమాలోచనలు జరుపుతారు.

కామన్వెల్త్ వైద్య మహాసభ

భారత ప్రతినిధివర్గానికి బి. ఎస్. మూర్తి నాయకత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: కంపాలాలో సెప్టెంబర్ 2 వ తేదీన ప్రారంభమవుతున్న కామన్వెల్త్ వైద్య మహాసభకు హాజరయ్యే భారతీయ ప్రతినిధివర్గానికి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నాయకత్వం వహిస్తున్నారు.

11 రోజులపాటు జరిగే ఈ మహాసభలో కుటుంబ నియంత్రణ, వైద్యవిద్యల పథకాలను వెలార్పడానికి సంబంధించిన సమస్యలపై కూడా చర్చ జరుగుతుంది.

'సినిమాలు సమాజ ప్రగతికి తోడ్పడాలి'

మంగళగిరిలో ఫిలింఫాన్స్ అవార్డుల సభలో కేంద్రమంత్రి శ్రీ షా హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) మంగళగిరి, సెప్టెంబర్ 1:

"సినిమాలు సామాజిక ప్రగతి దోహదకమైన విలువలను ప్రతిబింబించాలని నటీనటులు ప్రజలకు తమ జీవితాల ద్వారా కూడా అదర్శప్రాయులై దేశప్రగతికి దోహదించాలని" నెడిక్కడ ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ సభల్లో ఉత్తములుగా ఎన్నికైన సినిమా కళాకారులకు బహుమతు లందజేస్తూ కేంద్రసమాచార శాఖామంత్రి శ్రీ కె. కె షా ఉద్బోధించారు

సభకు ఆంధ్రప్రదేశ్ మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి సభను ప్రారంభించారు.

కేంద్రమంత్రి శ్రీ షా తమ ప్రసంగంలో ప్రేక్షకులు ఉత్తమాభిరుచిని పెంపొందించుకోవలసినఆవశ్యకతను, నటీనటులు నిర్మాతలు ఉత్తమాభిరుచులను పెంపొందించుకోవలసిన అవసరాన్ని వివరించారు.

శ్రీ షా యింకా యిలా అన్నారు: కళాకారులు ప్రజల జీవితాన్ని కాదు వారిలోనున్న ఆకాంక్షలకు కోర్కెలకు కూడా తమ నటనల ద్వారా చిత్రాలద్వారా ప్రతిబింబాలు కల్పించగలరు గనుకనే సినిమాలు యువతను స్త్రీలను బాగా ఆకర్షిస్తాయి. ఆంధ్రప్రదేశ్ సినిమాల నిర్మాణం విషయంలో కొన్ని నీతి నియమాలకు కట్టుబడి వుండటానికి కృషి చేస్తున్నదని తెలిసి నేను ఆనందిస్తున్నాను. మీ అభిరుచి 'ప్రాచ్య'మైనా పాశ్చాత్యమైనా అది మంచిది కావడం చాలా ముఖ్యం" "సినిమా అత్యంత ఉపయుక్తమైన ప్రచార సాధనం గనుక దేశంలోని చిత్ర పరిశ్రమ యిది గుర్తించి దేశ సామాజిక జీవితాన్ని ప్రగతి దాయకంగా తీర్చిదిద్దాలి"ని శ్రీ షా విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ యిట్టి ఫిలింఫాన్ సమావేశాలు అటు కళాకారులను, యిటు మంత్రులను సన్నిహితంగా తెచ్చే రీతి ప్రత్యేకించి గుంటూరు జిల్లాలో జరగటం తమకు ఆనందంగా ఉన్నదని, ప్రత్యేకించి కేంద్రమంత్రి శ్రీ షా తమ మధ్యన వుండటం మరింత ఆనందదాయకమని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కళాకారులకు ఆదినుంచి పెట్టింది పేరు అన్నారు.

ఈ సందర్భంలో ఆయన యీ ఏడాది వర్షాభావం వల్ల ఆంధ్రలో దుర్భిక్షం రానున్నదనే ఆందోళన పీడిస్తున్నదని ప్రస్తావించి లోగడ శ్రీ ఎన్. టి. రామారావు వంటి కళాకారులు నిధి వసూలు చేయడాన్ని గుర్తు చేసి ప్రశంసించారు. ఇప్పుడు కూడా మరో 10 రోజులు వర్షాలు లేక పోయినట్లయితే సినిమాకళాకారులు తిరిగి క్షామ నిధికి నడుం కట్టవలసి వస్తుందేమోనని ఆయన అన్నారు.

మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి మాట్లాడుతూ సినిమా పరిశ్రమ దేశమంతటా అభివృద్ధి చెందటానికి దేశ వ్యాప్తంగా కేటాయింపుల విషయంలో ఒకే నిధానాన్ని అనుసరించాలి అన్నారు. ఆంధ్ర ఫిలిం పరిశ్రమాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్రం యితోధికంగా తోడ్పడాలి అన్నారు.

న్యాయ శాఖా మంత్రి శ్రీ టి. వి. రాజు పులు ప్రసంగిస్తూ సినిమా కళాకారులు ఒక్కరే నటులు కారు. మంత్రులు, ప్రజలు మనం అందరం కూడా జీవన నాటక రంగంలో పాత్రధారులే. ప్రతిఒక్కరు తమ పాత్రను సముచితంగా అర్థం చేసుకుని నటించలేనే దేశానికి ప్రగతి అని పేర్కొన్నారు.

సినీ పరిశ్రమ దూరపు కొండలు నునుపు అన్నట్టు, దూరానికి బాగా అరర్థనీయంగా ఉన్నదని కన్ప్రపక్షి ప్లాలు, యిబ్బందులు దానికి ఉన్నాయని, ప్రజల కళాత్మక

(మిగతా 2 వ పేజీలో)

విశాఖవద్ద సముద్రం కోత నివారణకృషి

కేంద్ర రవాణాశాఖదే బాధ్యత

నీటి పారుదలశాఖపైకి నెట్టివేత

(స్వకీయ విలేఖరి) విశాఖపట్టణం, సెప్టెంబరు 1:

విశాఖపట్టణంవద్ద సముద్రపు కోతను నిరోధించడానికి సంబంధించిన బాధ్యతను కేంద్ర నీటిపారుదల శాఖపై కేంద్ర రవాణాశాఖ నెట్టివేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో రవాణాశాఖ చర్యలు తీసుకోనడానికి రవాణాశాఖ అంగీకరించడం లేదు.

ఈ విషయమై కేంద్ర రవాణాశాఖ మంత్రితో కొందరు పార్లమెంటు సభ్యులు వాదించారు. మంత్రి వైఖరిని యీ పార్లమెంటు సభ్యులు నిశితంగా విమర్శించారు.

ఒక పాత డ్రెడ్జర్‌ను కొనాలని విశాఖపట్టణం పోర్టు ట్రస్టు అధ్యక్షుడు చేసిన ప్రతిపాదనను కేంద్ర రవాణాశాఖామంత్రి ఆమోదించరనికూడా తెలుస్తోంది. ఈ విషయంలో యీ విధమైన జోక్యం చేసికొనడం వివర్యుకు గురికాగలదు.

రేవు నిర్మాణంలో సాంకేతిక విభాగానికి, పరిపాలనా విభాగానికిమధ్యగల అంతరంగల నిబంధనలవల్ల బీచ్‌లో ఏర్పడుతున్న సరమ్మతులు నిర్వహణ ఆలస్యం అవుతోంది.

కేంద్ర నీటిపారుదలశాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు రూపొందించిన సర్ మెర్టైన్ ఫైన్ లైన్ పథకాన్ని రేవు నిర్వహణ సంస్థ బుట్టదాఖలు చేసింది. ఈ పథకం అనుకుతు రు. 25 లక్షలు ఖర్చు కాగలదని అంచనా. సమస్యలు కోరవల్ల నిర్వచనాన్ని (సమూల పరిష్కారం) మంత్రిమండలి పరిశీలించడానికి శ్రీ కె. ఎల్. రావు యీ నెల 5 వ తేదీన యిక్కడికి వస్తున్నారు.

చెక్ ఉపమంత్రి ఆత్మహత్య

ప్రాగ్, సెప్టెంబరు 1—రష్యన్ రహస్య పోలీసులకు తన మంత్రిత్వ శాఖ ఫైల్స్ అప్పగించడానికి వ్యతిరేకించిన అనంతరం శుక్రవారంనాడు చెకోస్లొవాక్ దేశీయాంగశాఖ ఉపమంత్రి డాక్టర్ జాన్‌జరుబా ఆత్మహత్య చేసుకున్నట్టు అభిజ్ఞ వర్గాలవారు నిన్న తెలిపారు.

భారత హాకీజట్టు మెక్సికో పయనం

బొంబాయి, సెప్టెంబరు 1: ఒలింపిక్ క్రీడోత్సవాలలో పాల్గొనేందుకు మైదాని మీదుగా మెక్సికో వెళ్లడానికి 18 మంది సభ్యులతో భారత ఒలింపిక్ హాకీ బృందం నేటి ఉదయం ఇక్కడినుంచి ఎయిర్ ఇండియా విమానంలో బయలుదేరి వెళ్లింది. ఈ జట్టు నాయకుడు సేజల్ జనరల్ డి. ఎస్. కల్సా, కోచ్ శ్రీ బాలకృష్ణ సింగ్ బయలుదేరి వెళ్లారు.

యుగోస్లావియా-బల్గేరియా సరిహద్దుల్లో రష్యన్ సేనలు

తూర్పు ఐరోపా మొత్తంమీద భారీగా సోవియెట్ సైనిక సంచలనం

బెర్లిన్, సెప్టెంబరు 1:

యుగోస్లావియా బల్గేరియా సరిహద్దులవెంబడి మోహరించడానికిగాను 150,000 సోవియట్ సైనికులు బల్గేరియాలో ప్రవేశించినట్టు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

చెకోస్లొవాకియాను ఆక్రమించి వున్న సైన్యాలలో కొన్నింటి ఉపసంహరణను ఒక వైపుకు నెట్టివేస్తూ ఇటు తూర్పు ఐరోపా మొత్తంమీద రష్యన్ సైన్యాల సంచలనం విరివిగా కనబడుతున్నదని ఈ ప్రాంతంనుంచి వచ్చిన వార్తలు తెలియజేస్తున్నవి.

రుమేనియా సరిహద్దులలో సోవియట్ సైన్యాల భారీ కేంద్రీకరణ కలదని తూర్పు బెర్లిన్‌లోని దౌత్య వర్గాలు ధృవపరచాయి.

తూర్పు ఐరోపాలోని రష్యన్ సైనిక బలగాలు, లడగంగా టాంకులు, రాకెట్‌లు పనుచూస్తాయి. ఇప్పుడు వున్న రష్యన్ సైన్యాల సంఖ్య 350 నుంచి 400 వేల వరకు వుండవచ్చునని అంచనా వేస్తున్నారు.

పోలెండు, హంగరీలలోని బలాలను కూడా పెంచారు. పోలెండులోని సైన్యాలను 50 వేల నుంచి 200 వేలకు పెంచివేశారు.

హంగరీలో కొన్ని వారాలక్రిందట 75 వేలుగా వున్న రష్యన్ సైన్యం ఇప్పుడు 250 వేలకు పెరిగింది.

చెకోస్లొవాకియా సంక్షోభం తీరక పూర్వం, రష్యన్ సైన్యాలు 300 వేలు మేరకు చెకోస్లొవాకియాలో ప్రవేశించినట్లు తెలుస్తున్నది.

ఇప్పటి రాత, అదనపుమైన సైన్యంతోపాటుగా 10 లక్షల సైన్యాన్ని సోవియట్ సరిహద్దులలో సిద్ధంగా వుంచబడినదని కూడా తెలుస్తున్నది.

సైనిక సంచలనాలేగాక సోవియట్ ప్రచారయంత్రం రుమేనియా, యుగోస్లావియాల మీద విమర్శలు కురిపిస్తున్నది. యుగోస్లావియా అధినేత మార్షల్ టిటో 20 సంవత్సరాలనాడు నాస్కాంచి తిరిగివచ్చినట్టు పత్రికలు పేర్కొంటున్నాయి. ఇప్పుడు పరిస్థితి ఇప్పుడు మారుతున్నది.

చెక్-పశ్చిమ జర్మనీ సరిహద్దులో రాకపోకలు

మ్యూనిచ్, సెప్టెంబర్ 1 — ఇది ఇలా వుండగా చెకోస్లొవాకియా—పశ్చిమ జర్మనీ సరిహద్దుల్లో రాకపోకలను సోవియట్ సరిహద్దులు భద్రపరచే సిబ్బంది నిన్న నిలిపివేశారు.

తూర్పు బవేరియాలో వున్న ఫిచ్‌టెల్‌గెబిర్గ్, రైన్‌డ్, ఫస్ట్ ఇగ్నార్ ప్రదేశాలలో సోవియట్ సరిహద్దులలో సోవియట్ అధికారుల బృందాల అధికారులు సంప్రదింపుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే సోవియట్ అధికారులు ప్రస్తుతం చెకోస్లొవాకియా సరిహద్దు అధికారులతో జరిపిన సమావేశాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. యూరోపియన్ సంఘటనలు, సమస్యలపై విదేశీ రాయబారులు సమాలోచనలు జరుపుతారు.

చెక్ ప్రెసిడియంలో కొత్త మార్పులు

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 1

డ్యూబెక్ నేతృత్వంలో 20 మంది కొత్త ప్రెసీడియమ్ సభ్యులను చెకోస్లొవాకియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నిన్న ఎన్నుకున్నదని యుగోస్లావ్ వార్తాసంస్థ బాంబింగ్ తెలియజేసింది.

జెకోస్లొవాకియా విదేశాంగమంత్రి జోసెఫ్ పావెల్ రాజీనామా ఆమోదించడం జరిగింది, ఆయన స్థానంలో జాన్ పెల్నార్‌ను నియమించారని ప్రాగ్‌లో అధికారపూర్వకంగా ప్రకటించారు.

సోవియట్ నిర్బంధయాత్రకు ముందు కేంద్ర కమిటీలోనూ ఉన్న ఎనిమిదిమంది సభ్యులు ఎన్నికలో పరాజయం పొందారు. సెంట్రల్ కమిటీలో సోవియట్ అనుకూల వైఖరిని అవలంబించిన ప్రెసిడియం కొత్తగా కూడా పీఠంలో కలరు.

తొమ్మిది మంది కొత్త సభ్యులలో సెక్రటేరియట్‌కు ఎన్నికయినట్లు కూడా కేంద్ర సంఘం ప్రకటించింది, సోవియట్ అనుకూల వైఖరిని ప్రదర్శించే క్రిస్టోఫర్ సిజార్ ఉపసంహరించబడినట్లు ప్రకటించారు.

వాయిదాల చెల్లింపుమీద ట్రాన్సిస్టర్

తేలిక వాయిదాలలో చెల్లింపుమీద ట్రాన్సిస్టర్ రు. 10 చెల్లించుచూ రు. 320 వెలగల ప్రతి సం "ఎస్‌కార్ట్" బ్రాండ్ ఆల్ వరల్డ్, పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. నేడే వ్రాయండి.

Eastern Agencies (APDM-10) Post Box 1194, Delhi—6.

పుస్తకములు

పుస్తకముల సెట్టు రు. 5—50 (1) కోక్కోకశాస్త్రం (2) సుహృత్ సుందర పద్యములు (4) 84 ఆసనములు (5) రతిశాస్త్ర ఫోటో ఆల్బం. ఒక్కొక్కటి రు. 2/—. పోస్టేజి, ప్యాకింగు ఉచితం. ఇరుగ్రేమిలో వ్రాయండి.

ROOLEKHA TRADERS, (APAT-1) Beat No. 13, Aligarh.

1968-69 లో మీ అదృష్టము

మీరు ఒక తొమ్మిదు కార్డుమీద యీ పుష్పము బొమ్మ వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మీకు మీకు రాబోవు వత్సరం నెలలూ రకరకాల సంఘటనలు ఆర్థికపరంగా లాభ నష్టాలు, సర్వీసులో ప్రమోషన్ & ట్రాన్సఫర్లు, పిల్లల జననం, వివాహం, నుభ సంతోషాలు మరియు చెడు నక్షత్రములకు శాంతిచేసుకొను విధానములు. రు. 1—25 అంతే పంపెదము. పోస్టు ఖర్చు అదనం. ఒకదఫా చూచిన తృప్తి చెందగలరు.

Pt. DEV DUTT SHASTRY Raj Jyotshi, (APM) P.B. 86. JULLUNDUR CITY.

సోమియోపతి

ఇంగ్లీషులోనున్నవెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్ ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషను సంపాదించ సందేహములగుటకును ఇదిమిక్కిలి ఉపయోగమైనది. వివరములు గల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ క్రింద యడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ 6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

పిడాల మేకులా?

చింతపడవద్దు

పాదములలో మేకులను వేళ్లతో పోగొట్టి స్వస్థత పై పూతలవండి. వెల రు. 1/- యింగా లేక వి.పి.పి. ద్వారా పొందగలరు.

శ్రీ ఇంబికా మెడికల్ హాల్ పి.బి. నం. 30, 19, కుమారప్పముదలి వీధి, (రుగన్ టాంకీద నమీపం మద్రాసు 1. ఫోన్: 37533.

ట్రాన్సిస్టర్లు

కోలంబోటిప్ పద్ధతిపై రు. 2/— అరే రు. 33 విలువగల ఆల్‌వరల్డ్ పోర్టబుల్ 3 బ్యాండ్, ట్రాన్సిస్టర్ సంబంధమును, నెంబరే దరఖాస్తు చేయండి. Ceylon Traders (APM-11) Post Box 1257, Delhi-6.

EDUCATIONAL

AccountTest Andhra pradesh for Executive Officers, SubordinateOfficers Parts: I, II; P.W.D. Headmasters, Deputy Inspectors Tests & Zilla Parishad Tests. Postal tution offered. Previous years Questions/Answers & Summaries also available for above Tests. Apply: Account Test Institute, Madras-8.

కావలెను

ఎస్. వి. ఆర్. ఎం. బేసిక్ ట్రెయినింగు స్కూలు, వాకాడు (నెల్లూరుజిల్లా) యందు ఈ క్రింది ఉద్యోగములలో పనిచేయుగోరువారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. (1) టైపిస్టు— హైయ్యర్ పరీక్ష అయిన వారు— ఒకరు. (2) సోషల్‌స్టడీస్ అసిస్టెంట్— బి.ఎ.బి.ఇడి. అనుభవము గల వారు— ఒకరు. —కరస్పాండెంట్

కావలెను

సీతమ్మ నర్సరీ స్కూలు, వాకాడు (నెల్లూరు జిల్లా) యందు యీ క్రింది ఉద్యోగము నందు పనిచేయగోరువారినుండి దరఖాస్తులు కోరడమైనది. (1) నర్సరీ ట్రెయిన్డ్ లేడీ టీచరు— ఒకరు. అనుభవము గల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును— కరస్పాండెంట్

వేలం ప్రకటన

పెరంబూరు, జనరల్ స్టోర్సు డిపోయందు రీ—రోలబుల్ ఇండస్ట్రియల్, మెల్టింగ్ స్క్రాప్ స్క్రాప్, గర్డర్లు, 45 నాలసుల పీపాలు, పనికిరాని రోలింగ్ స్టాకు వగైరాలు రేపు 11—9—68 ఉ. 9 గం.కు కంట్రోలర్ అప్‌స్టోర్సు, దక్షిణరైల్వే, మద్రాసు వారి ఉత్తర్వుల మేరకు ముట్రేస్, మదరాస్—1 వారిచే బహిరంగవేలంలోనమ్మబడును.

విజయవాడ మునిసిపాలిటీ

నోటీసు

Re No. 26131/68-A 13

1968 [illegible] కృష్ణా పుష్కరాలకు సందర్భంలో ది 6—10—68 నుండి 30—10—68 వరకు విజయవాడ పట్టణము, దానికి పరిసరములలో 4.8 కిలోమీటర్ల వైశాల్యములోని ప్రదేశము లో "పిల్‌గ్రిమ్‌టూరిస్టు మరియు జందుపబలమీద, వాహనములమీద రుసుము (Toll) వసూలు చేసుకొను హక్కుది 12—9—1968 ఉదయం 10—30 గ. నుండి పురపాలక సంఘ కార్యాలయములో బహిరంగవేలంగ వేలము వేయబడును.

వేలం నోటీసుకు సంబంధించిన షరతులు, ధరావతులు వివరములు ఆఫీసు పనిచేయు వేళలో దరఖాస్తుచేసి పొందవచ్చును.

సం) కె. మాధవరావు, శెక్రెటరీ, పుష్కరం కమిటీ మరియు స్పెషల్ ఆఫీసరు, విజయవాడ మునిసిపాలిటీ తేది 29—8—1968

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం EN/GB RJY 4/68

ఈ క్రింద తెలిపిన పనికి డివిజనల్ ఇంజనీర్, గోదావరి బ్రిడ్జి, దక్షిణమధ్యరైల్వే రాజమండ్రి వారిచే సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. పనిపేరు:— కొవ్వూరు— రాజమండ్రి మధ్య రెండవ రైలుమార్గం నిర్మాణము— రెండవ గోదావరి వంతెన నిర్మాణంలో సబ్— ప్రస్తుతము రాజమండ్రిలో గోదావరి వంతెనమీద రాజమండ్రి రైల్వే స్టేషన్‌వరకు అప్రోచ్‌లైనుయొక్క అలైన్‌మెంటు మీదగల ప్రభుత్వ బాలికల మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీస్కూల్—కవ—(బెనింగ్ స్కూల్ భవనముయొక్క కొంత భాగమును పడగొట్టుట. (విజయము పొందిన టెండరు భవనము పడగొట్టగా నీర్పడిన శిథిలములలో నున్నికినచ్చు సామాగ్రిని తీసుకొనుటకు అనుమతి ఇవ్వబడినది మరియు పడగొట్టిన సామగ్రిని, శిథిలములను పూర్తిగా సదరు స్థలమునుంచి తొలగించుటకవకాశమియ్యబడినది.)
2. సుమారు విలువ రూపాయలలో: ఓ. టెండరు ఫారములో టెండరరుచే తెలియపర్చిన మొత్తమును ఏజయము పొందిన టెండరరు సైరైల్వే వారికి చెల్లించవలయును.
3. చెల్లించ వలసిన ధరావతు : రు. 1000 — (ఒక వెయ్యి రూపాయలు మాత్రము)
4. పని పూర్తి చేయవలసిన కాలము : 45 రోజులు
5. టెండరు ఫారం ఖరీదు : రు. 10—00 (పదిరూపాయలు మాత్రము).
6. టెండరు ఫారములు జారీకి ఆఖరులేది: 13—9—1968 మ. 3—00 గం. వరకు
7. ధరావతు డిపాజిటు చేయుటకుఆఖరులేది: 13—9—1968 మ. 12—00గం.వరకు
8. టెండర్లు స్వీకరించు ఆఖరులేది,కాలము: 16—9—1968మ. 3—00గం.వరకు
9. టెండర్లు తెరుచు తేది,సమయము: 16—9—1968 మ. 3—30గం. వరకు.

గమనిక:—(1) పనికై ధరావతు సొమ్మును చీఫ్ క్యాషియర్ దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్ వారికి లేక సీనియర్ సేక్లర్క్, కన్‌స్ట్రక్షన్, రాజమండ్రి, దక్షిణ మధ్య రైల్వేవారికిగానిపై తెలిపిన గడువు తేదీన మ. 12—00 గంటలలోగా చెల్లించి, పొందిన రశీదును టెండరుఫారమునకు జతపర్చి పంపవలెను. ధరావతు సొమ్ము చెల్లించినట్లు క్యాష్ రశీదు జతపర్చక పంపిన టెండర్లు (లమ్‌సమ్ డిపాజిటర్లు విషయములో తప్ప) నిరాకరించెదరు.

(2) ఇతర రైల్వేలనద్ద చేసిన లమ్‌సమ్ ధరావతు సొమ్ము పరిగణనకు తీసుకొనరు. లమ్‌సమ్ ధరావతు సొమ్ము సౌకర్యము పొందదలచిన టెండర్లు ఈ రైల్వేకు, నిర్ణీత లమ్‌సమ్ ధరావతుసొమ్ము వేరుగా చెల్లించవలెను.

(3) టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు, సర్టిఫికేట్, సాల్వెన్సీ సర్టిఫికేట్, పూర్వానుభవము తెలిపే యోగ్యత పత్రము తప్పక జతపర్చి పంపవలెను. లోగడ పంపియున్నట్లయితే ఏ సందర్భములో పంపినది, ఆ పని వివరములు తెలియుపర్చవలెను. పంపకపోయినట్లయితే పార్టనర్‌షిప్‌డీడు, పవర్ ఆఫ్ అటార్నీ కూడా దాఖలు పర్చవలెను.

(4) ఇరుకు నివారణము టెండరు ఫారములలో కలవు. టెండరు ఫారము ఖరీదుకుగాను రు. 10 —లను సీనియర్ సేక్లర్క్, కన్‌స్ట్రక్షన్, దక్షిణమధ్య రైల్వే, రాజమండ్రి—2 వారికి లేక డి. ఎ. రైల్వేమీద ఏ స్టేషనుమాస్టరుకైనను చెల్లించి (అరిగి యివ్వరు) వారు యిచ్చిన రశీదును డివిజనల్ ఇంజనీర్, గోదావరిబ్రిడ్జి,దక్షిణ మధ్యరైల్వే రాజమండ్రి—2 వారి కార్యాలయములో పై తెలిపిన తేదీన మ. 3 గంటలలోగా దాఖలుపర్చి ఫారములు పొందవలెను. (వీటిని యితరులకు మార్చరాదు.)

టెండరు ఫారముల ఖరీదుక్రింద ఏ విధమైనవి చెల్లింపులు డివిజనల్ ఇంజనీర్‌వారు నరాసరి తీసుకొనరు.

డివిజనల్ ఇంజనీర్,
గోదావరి బ్రిడ్జి, రాజమండ్రి.



[illegible] 28న [illegible] నెరవేర్చబడుతుంది [illegible] ప్రజెక్టును సందర్శించారు.

బెండపూడి హత్యకేసు :

ముద్దాయిల హాజ్యాలాలు

పిఠాపురం మెజిస్ట్రేటు సాక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

రాజమండ్రి, సెప్టెంబరు 1 : బెండపూడి హత్య కేసులో 3, 4, 5 ముద్దాయిలు నేరం చేసినట్లు అంగీకరిస్తూ తన వద్ద నాగాలాలు ఇచ్చారని పిఠాపురం ఫస్టు క్లాస్ మేజిస్ట్రేటు సాక్ష్యం చెప్పారు.

లంచరికుముందు ఎలక్ట్రికల్ అసిస్టెంటు ఇంజనీరు కరంటు షాక్‌వల్ల అప్పారావు మృతి చెంది ఉండడని సాక్ష్యమిచ్చారు.

వారి సాక్ష్యాల వివరాలు ఇవి:

ఎలక్ట్రికల్ ఇంజనీర్ సాక్ష్యం

11 వ రోజు విచారణ — 39 వ సాక్షి: ఎస్. మహంతి (విద్యుచ్ఛక్తి శాఖ అసిస్టెంటు ఇంజనీయరు) 10 రోజుల పట్టి బాండిస్‌లో బాధితులున్నారు. సాధారణ కోటలో 67 మంది అసిస్టెంటు ఇంజనీయరుగా ఉన్నారు. బెండపూడి నా ఏరియాలోనే ఉంది. (జారిస్టిక్షన్) ఎలెక్ట్రిసిటీ ఆక్టు క్రింద నేను ఇన్‌స్పెక్టరును కూడా.

(ప్రశ్న : విద్యుచ్ఛక్తి ప్రమాదం వల్ల ఒక వ్యక్తి చనిపోతే ఆ యింటి యజమాని గాని, యింట్లో ఉన్న వారు గాని రిపోర్టు చేయాలి కదా.

సమా : అవును. ఇన్‌స్పెక్టరుకు 44(ఎ) కింద పంపాలి.

ప్రశ్న : 1, 2 ముద్దాయిల యిల్లు తెలుసు కదా.

సమా : బెండపూడిలో తెలుసు.

ప్రశ్న : ఏ రోజు, ఏ సమయంలో మీకు సమాచారం వచ్చింది ?

సమా : 22 మార్చిన రాత్రి 10—30 గంటలకు పిఠాపురం నుండి సూపర్వైజర్ నుండి టెలిఫోనులో సమాచారం వచ్చింది.

ప్రశ్న : (కోర్టు వారు) ఏమని సమాచారం వచ్చింది ?

సమా : 1వ ముద్దాయి యింట్లో విద్యుచ్ఛక్తి ప్రమాదం వల్ల మరణం సంభవించింది. పోలీసువారు వెంటనే మిమ్మల్ని రావాలని కోరుతున్నారు అని సమాచారం అందింది. వెంటనే పిఠాపురంలో సూపర్వైజరును తీసుకొని రాత్రి 12 గంటలకు బెండపూడి వెళ్లాను. నేను వెళ్లేటప్పటికి పోలీసు విచారణ జరుగుతోంది.

కోర్టు ప్రశ్న : మీకు 1వ ముద్దాయిని ఇది వరకు తెలుసా.

సమా : తెలుసు.

ప్రశ్న : అప్పుడు ఏమి జరుగుతోంది?

సమా : నేను వెళ్లేటప్పటికి అన్నవరం సబ్ ఇన్‌స్పెక్టరు 1వ ముద్దాయిని విచారిస్తున్నారు. అయింతరువాత నన్ను శవం దగ్గరకు తీసుకొని వెళ్లారు. 1వ ముద్దాయి నుండి స్టేటు మెంటు వ్రాయించాను.

తరువాత శవం పద్దకు వెళ్లాను.

ప్రశ్న : దాన్ని చదివి 1వ ముద్దాయి సంతకం తీసుకున్నారా ?

సమా : తీసుకున్నారు.

సబ్ ఇన్‌స్పెక్టరు, నేను యిద్దరం ఒక సర్యాయం స్టేటుమెంటు వ్రాయించాము.

ప్రశ్న: (కోర్టు) మీ విధి నిర్వహణ కోసం చేశారా?

సమా: నా విధి నిర్వహణ కోసం యీ స్టేటుమెంటు రికార్డు చేయించాను.

ప్రశ్న: శవం ఎక్కడ వుంది?

సమా: రెండు యిండ్లకు మధ్యలో వున్న రెండు సిమెంటు బెంచీల మధ్యలో పశ్చిమవైపు బెంచీకి దగ్గరగా వుంది. పైనున్న ఎలెక్ట్రిక్ వైరు యీ శవానికి రైసులో లేవు. (శ్రీ పరిస్థితిని కోర్టువారికి బాగా వివరం చేయటానికి యింటి నమూనా ప్రదర్శింప బడింది.)

ప్రశ్న: శవాన్ని చూడగానే మీకు ఏ అభిప్రాయం కలిగింది ?

సమా: ఎలెక్ట్రిసిటిషాకువల్ల మరణం సంభవించివుండదు అని అభిప్రాయపడ్డాను. అలా ప్రకటించాను.

ప్రశ్న: ఎందువల్ల అలా అభిప్రాయపడ్డారు?

సమా: శవం రొమ్ము మీద తీగెల చుట్టవుంది. తీగెల రొనలు ముక్కులోకి వున్నాయి. తెగినతీగ అలా ముక్కులోనికి పోవటం అసంభవం అయినందువల్ల ఎలెక్ట్రిక్‌షాక్‌వల్ల మరణం సంభవించి వుండదు అని అభిప్రాయపడ్డాను.

ప్రశ్న: తీగె ఎలా వుంది?

సమా: ఉత్తరపు కొస గుండెమీద వుంది. దక్షిణపుకొస నూనూలుగా వుంది.

ప్రశ్న: శవ దేహాన్ని పరిశీలించారా?

సమా: దేహం మీద ఎక్కడా ఎలెక్ట్రిక్ షాకు చిహ్నాలు లేవు.

ప్రశ్న: శవం ఎలా వుంది?

సమా: అంగాలు ఉత్తరంగా, కాళ్లు దక్షిణంగా దేహం అంతా తెల్లగా (వైట్ కలర్) వుంది.

ప్రశ్న: మీ అనుభవంలో నన్ను ఎలెక్ట్రిక్ షాకుల్లో మరణాలు చూశారు?

సమా: 20 నుండి 25 అనుభవాలు.

ప్రశ్న: షాకువల్ల వెంటనే జరిగేది ఏమిటి?

సమా: సూటిగా పడుకునుగా వుండదు. గుండ్రంగా రొట్టెముంటలా వుంటుంది.

ప్రశ్న: అవయవాలు (చేతులు కాళ్లు ముడుచుకుని) ఎలా వుంటాయి?

సమా: వంగి వుంటాయి.

ప్రశ్న: తీగె తెగకొడితే ఇన్‌సులేషన్ పరిస్థితి ఏమిటి?

సమా: ఇన్‌సులేషన్ తీసివేసి వుండదు. ఒక వేళ తీసివేయబడి వుంటే అది మిగతా వానికి చుట్టబడి వుండాలి.

ప్రశ్న: ఇన్‌సులేషన్ ఏమయి వుంటుందంటారు?

సమా: ఎవరో తీసి వుండాలి.

ప్రశ్న: ఎందుకు తీసివేయాలి ?

సమా: విద్యుచ్ఛక్తి సరఫరా తీగె శరీరానికి తగులటానికి.

ప్రశ్న: వెనుక నుండి విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేస్తారా?

సమా: వెనుక లైన్ మిల్లు వుంది. దానికి ఇండస్ట్రియల్ లోడ్ కనెక్షన్ యిచ్చాము. దాని నుండి వెనుక యింటికి కనెక్షన్ పెట్టుకున్నారు.

ప్రశ్న: ప్రభుత్వానికిపిటుదిరిపోర్టుపంపారా?

సమా: చీఫ్ ఇంజనీయరు ఎలెక్ట్రిసిటీ బోర్డు కు 26—3—68న పంపి, దాని కాపీలు సూపరింటెండింగ్ ఇంజనీయరుకు, తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుకు పంపాను.

ప్రశ్న: డాక్టరు అభిప్రాయం కూడా తెలుసుకున్నారా?

సమా: డాక్టరు టి. అప్పారావు సమాధానం పంపారు. ఆ సమాధానాన్ని కోర్టువారు రికార్డు చేసుకున్నారు. (ఆయన కూడా విద్యుచ్ఛక్తి షాకువల్లకాదు. మరో దానివల్ల ఏదైనా కావాలినే అభిప్రాయం యిచ్చారు).

ప్రశ్న: డాక్టరు సమాధానం వచ్చిన తరువాత తుది రిపోర్టు పంపారా?

సమా: 23—4—68న పంపాను.

ప్రశ్న: తీగె తెగినట్లుగాని, తెంపినట్లుగాని అభిప్రాయ పడుతున్నారా?

సమా: తెగ లేదు, తెంపలేదు.

ప్రశ్న: శవం వద్ద యింకేమి వుంది?

సమా: ఒక కొయ్యకుర్చీ (పోల్డెడ్‌చైర్) తలకాయ వద్దవుంది.

ప్రశ్న: ఆ కుర్చీవున్న చోట ఆ కుర్చీలో మనిషి కూర్చుని వుంటే ఎలెక్ట్రిక్‌షాక్ తగిలితే ఏమవుతుంది?

సమా: కుర్చీ కూడా పడిపోతుంది. శవం ఉన్నచోట అది పడి వుండదు. ముందు వైపుకో, ప్రక్కకో పడివుండదు.

ప్రశ్న: రెండు యిళ్ళు కలిపే తీగెకు మధ్య ఒక లైటు వుంది. డోమ్‌లైటు వుంది?

సమా: వుంది.

ప్రశ్న: తెగిపడితే యీ డోములైటు అలాగే వుంటుందా?

సమా: డోములైటు కూడా పడిపోతుంది.

ప్రశ్న: సి. ఐ. డి. పోలీసువారు విచారించారా?

సమా: విచారించారు.

ప్రశ్న: శవం, నైరులైన్ల పొజిషన్లను పోటో తీసే అభిప్రాయం కలిగిందా?

సమా: అవును. పోటో తీయవలసిందిగా 23—3—68న అన్నవరంసబ్‌ఇన్‌స్పెక్టరుకు సలహా యిచ్చాను.

ప్రశ్న: ముక్కు పరిస్థితి ఎలా ఉంది?

సమా: ముక్కు రెండు రంధ్రాలగుండా నెత్తురు వస్తోంది.

ప్రశ్న: నెత్తురుకు బయట ఉన్నాయా తీగెలు లోపల ఉన్నాయా?

సమా: నెత్తురులోనే ఉన్నాయి.

ప్రశ్న: సబ్ ఇన్‌స్పెక్టరు పోటోగ్రావులు తీయించారా?

సమా: అవసరం లేదన్నారు.

1, 2, 6 ముద్దాయిల న్యాయవాది శ్రీ కె. వెంకటేశ్వరరావు క్రాస్ పరీక్ష :

ప్రశ్న : పొనులో మీకు వచ్చిన సమాచారాన్ని వ్రాసి పెట్టారా ?

సమా : లేదు.

ప్రశ్న : ఇంటికి కరెంటు ఉందా ?

సమా : లేదు.

ప్రశ్న : ఎలెక్ట్రిక్‌సిటి ఆక్టుక్రింద స్టేట్ మెంట్లు రికార్డు చేయాలని ఉందా ?

ప్రశ్న : స్టేటుమెంటు వ్రాసినవారు ఎవరు ? మీ డిపార్టుమెంటు మనిషా ?

సమా : మా డిపార్టుమెంటు మనిషికాదు. అతను కోటగిరి వెంకటసుబ్బారావు.

కోర్టువారు—మీరు వ్రాయమన్నారా?

సమా : అవును.

ప్రశ్న : మీరు వ్రాయమని కోరగా వ్రాసినట్లు దానిమీద లేదు.

సమా : దానిమీద వ్రాయలేదు.

ప్రశ్న : తేది వ్రాసి దానిమీద మళ్లీ వ్రాసి ఉంది.

సమా : అవును. నేనే వ్రాశాను.

ప్రశ్న : కచ్చేరి సావిడిలో కూర్చొని రికార్డు చేశారు కదా?

సమా : అవును.

ప్రశ్న : మొదటి రిపోర్టులో స్టేటుమెంట్లు తీసుకున్నట్లు వ్రాయలేదు. ఆ స్టేటుమెంట్లు జతపరచలేదు.

సమా : స్టేటుమెంట్లు తీసుకున్నట్లు మేము ఉదహరించము.

ప్రశ్న : 23వ మధ్యాహ్నం 12 గంటలకు వెళ్లి ఎన్నింటి వరకు ఉన్నారు ?

సమా : ఆ ఇంటికి వెళ్లి సాయంత్రం 4 గంటలవరకు ఉన్నాను.

ప్రశ్న : 24వ తేది మీరు అధికార్లకు టెలిగ్రాములు ఇచ్చారా ?

సమా : అవును బెండపూడినుండి తిరిగి వచ్చిన తరువాత 24 సాయంత్రం టెలిగ్రాం ఇచ్చాను. (నా పైలులో ఇప్పుడు లేవు)

ప్రశ్న : 44 ఎ రూలుక్రింది ప్రాసిక్యూషన్ పంపాలి.

సమా : అవును పంపాను. 24వ తేది పంపాను.

ప్రశ్న : ఆ టెలిగ్రాములలోను ఈ ఫారంలోను 'విద్యుచ్ఛక్తి షాకు అని అనుమానం ఉన్నది, అనే ఉదహరించారు.

సమా : అవును. వెంటనే నాకు అభిప్రాయం కలిగినా అది ఇంకా ధృడం కాలేదు కాబట్టి ఉదహరించలేదు.

ప్రశ్న : దేహం మీద గాయాలు ఉన్న విషయం ఏమీ ఉదహరించలేదు.

సమా : ఎలెక్ట్రిక్ షాకువల్ల కలిగిన గాయాలు లేవు కాబట్టి ఉదహరించలేదు.

ప్రశ్న : తీగెలు తెగగొట్టబడినట్లు అందులో ఉదహరించలేదు. మీరు తెగకొట్టబడినవే అని అభిప్రాయపడుతున్నారుకదా?

సమా : లేదు.

ప్రశ్న : విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్న తీగె శరీరానికి తగిలితే కాలిన మచ్చలు విధిగా ఉంటవా?

సమా : సాధారణంగా ఉంటాయి.

ఇంతలో విరామ సమయం అయింది.

విరామం అయిం తరువాత క్రాస్‌పరీక్ష కొనసాగింది.

ప్రశ్న : మీ శాఖలో ఉద్యోగి చొక్కలింగం ఉన్నాడు

సమా : అవును

ప్రశ్న : లైను హెల్పరు అతని ఉద్యోగం.

సమా : అవును.

ప్రశ్న : అతను ఆ రాత్రి బెండపూడిలో ఇంటి 'స్విచ్ ఆఫ్ చేశారా ?

సమా : ఆ రాత్రి 11 గంటలకు 'స్విచ్ ఆఫ్' చేసినట్లు తరువాత నాకు తెలిసింది.

ప్రశ్న : మెయిన్‌వద్ద కట్ చేస్తే సరఫరా ఆగిపోతుంది.

సమా : అవును. తీగె తెగినచోట విద్యుచ్ఛక్తి ఉండదు.

ప్రశ్న : కరెంటు రెండువైపులనుంచి రావచ్చు కదా ?

సమా : అవును .

ప్రశ్న : మీరు వెళ్లేటప్పటికి కరెంటు లేదు కదా. కరెంటు ఎటువైపునుండి అంతకు ముందు సరఫరాయింది కనుక్కున్నారా .

సమా : లేదు.

ప్రశ్న : వెనుక ఉన్న మిల్లు వైపు నుండి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంటే తెగిన తీగె కూడా కరెంటు ఉన్న తీగె కదా ?

సమా : షార్టు సర్క్యూట్ అవుతుంది.

ప్రశ్న : అప్పుడు ఏమి అవుతుంది ?

సమా : ఆ సెక్షన్ ఫ్యూజు పోతుంది.

ప్రశ్న : ఎన్ని సర్క్యూట్లు ఉన్నాయో విచారించారా ?

సమా : లేదు.

సాక్షి పంపిన రిపోర్టులోని అంశాల గురించి కొన్ని ప్రశ్నలు అడిగారు.

'ఒకే చోట ఒకే స్థెంలో' అని ఆ రిపోర్టులో ఉంది.

ప్రశ్న : సరఫరా అవుతున్న తీగె తెగినప్పుడు, ఆ తీగె డోంలైటు బరువువల్ల కొంత టయం అయింతర్వాత రక్షణ తీగె కూడా ఎక్కడయినా తెగిపోవచ్చు కదా ?

సమా : అవును.

ప్రశ్న : ఆ తీగెను పరిశీలించారా ?

సమా : పరిశీలించాను.

ప్రశ్న : తీగె ఎంతకాలం పనికివస్తుంది?

సమా : ఎప్పుడు కనెక్టు చేసిందో దాన్ని పట్టి లెక్క వేస్తాము.

ప్రశ్న : తీగె ఎంతకాలం ఉపయోగపడుతూంది ?

సమా : మామూలుగా 10 సంవత్సరాలు.

ప్రశ్న : రక్షణ తీగె ఉత్తరం, దక్షిణం రెండు వైపుల 'హుక్' లతో బిగించి ఉంటాయా ?

సమా : అవును.

ప్రశ్న : దక్షిణవైపు 'హుక్' బాగానేఉంది?

సమా : అవును.

ప్రశ్న : ఇంటి కనెక్షన్ 230 వోల్టులు.

సమా : అవును.

ప్రశ్న : ఉత్తర వైపుకూడా 'హుక్' ఉంది.

కోర్టువారి అనుమతితో ప్రాసిక్యూటర్ క్రాస్‌పరీక్ష చేశారు.

ప్రశ్న : ప్రతి సర్క్యూట్‌కు ఒక ఫ్యూజు ఉంటుందా ?

సమా : ఉంటుంది. ఎన్ని ఫ్యూజులు ఉన్నాయో లెక్కపెట్టలేదు.

ప్రశ్న: ముందు యింటి నుండి కరెంటు పారుతున్నా, వెనుక వైపు నుండి కరెంటుపారుతున్నా, మధ్యలో అనగా శవం పడివున్నచోట స్విచ్‌ఆఫ్‌చేసి కరెంటు లేకుండా చేయవచ్చు కదా?

సమా: చేయవచ్చు.

ప్రశ్న: ముందు యింటికి ఒక మెయిన్ బోర్డు, వెనుక యింటికి వేరొక మెయిన్ బోర్డు వుందికదా ?

సమా: వేరే మెయిన్‌లు వున్నాయి.

ప్రశ్న : ప్రాథమిక రిపోర్టులో మీ నిర్ణయం తెలిపారా?

సమా: లేదు.

ప్రశ్న: ముందు పోలునుండి విద్యుచ్ఛక్తి సరఫరా చేసే వైరు మెయిన్ స్విచ్ అవుచేయకుండా కత్తిరించటానికివీలుందా?

సమా: వీలులేదు.

ప్రశ్న: పైన తీగెల నీడ క్రింద నేలమీద కనిపిస్తుంది?

సమా: అవును.

మేజిస్ట్రేటు సాక్ష్యం

40వ సాక్షి సి. గోపాలరెడ్డి పిఠాపురం 1 తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేటు

పిఠాపురం మేజిస్ట్రేటు:—

28—4—68న 3, 4, 5 ముద్దాయిలనుతెచ్చి 29న నా ఎదుట హాజరు చేయబడ్డారు. ఒక్కొక్కరిని అడిగి కొంత సమయం యిచ్చి వారు యిచ్చిన వాఙ్మూలాలను రికార్డుచేశాను. వారెవ్వరు వారికి జ్యుడిషియల్ కస్టడీలో దవర్జన్యం, బాధ జరిగిందని ఫిర్యాదుచేయలేదు. ఈ ఒప్పుకోలు చేసినందువల్ల, వారిని అప్రూవర్లుగా తీసుకోటంగాని, వారికి వ్యతిరేకంగా సాక్ష్యం గావడము అనిగాని వారిని హెచ్చరించాను.

మరుసటి రోజు అనగా 30వ తేదీవరకు వారికి టయం యిచ్చాము. ముందు 4 వ ముద్దాయి కె. బసవరాజును, తరువాత 5వ ముద్దాయి ఎస్. లక్ష్మణస్వామిని విచారకు 3వ ముద్దాయి చిట్టెమ్మను విచారించాను. ముద్దాయిలకు వేసిన ప్రశ్నలను వారిచ్చిన సమాధానాలు పరిశీలించి తృప్తిపడి విచారకు నా సర్టిఫికేటు యిచ్చాను. 4వ ముద్దాయి సంతకం చేశాడు. 3, 5 ముద్దాయిలు వేలిముద్ర వేశారు.

తుని సబ్‌జైలు నుండి పిఠాపురంలో నా జ్యుడిషియల్ కస్టడీకి బదిలీ చేశారు.

1, 2, 6 ముద్దాయిల న్యాయవాది శ్రీ కె. వెంకటేశ్వరరావు క్రాస్ పరీక్ష:—

ప్రశ్న: పిఠాపురంలో పోలీసు స్టేషన్, సబ్ జైలు ఒకే ఆవరణలో వుంది.

సమా: అవును.

ప్రశ్న: సబ్ జైలు సూపరింటెండెంటుగా మీరు అక్కడికి వెళ్ళనక్కరలేదు?

సమా: వెళ్ళనక్కరలేదు.

3, 5 ముద్దాయిల న్యాయవాది శర్మ క్రాస్ పరీక్ష:—

4 వ ముద్దాయి స్టేటుమెంటులో చివరి వాక్యం పోలీసువారు పట్టుకున్నారు. నిజం చెపితే ప్రభుత్వం క్షమిస్తుందని చెప్పారు అని వుంది.

ప్రశ్న: చివరి అక్షరం 'ను లేక 'ర' స్టేటుమెంటులో పై వాక్యాలలో కూడా ఏకవచనం బహువచనం పర్యాయ పదాలుగా వాడబడినట్లు చూపబడింది.

సమా: అంతే సరిగా చెప్పలేను.

సాయంత్రం 4—30 గంటలకు వివరణ ముగిసింది.

జైలులో ఖైదీలు: దేశీయాంగ మంత్రి రాజీనామా ఆమోదం

(1వ పేజీ తరువాయి)

ఆమోదించినట్లు ప్రకటించారని ఆయన తెలిపింది.

కొత్త ప్రెసిడియం సభ్యుల పేర్లు ఇవి:—అలెగ్జాండర్ డ్యూబెక్, జోల్జిచ్ సెర్నిక్ (ప్రస్తుతం) ఎడుడిన్ ఎర్నాస్ (జాతీయ చెకోస్లావాక్ దళం ప్రధాన కార్యదర్శి) వాసిల్ బిలాక్, మదాం హార్డినోవా, హెమిసెక్, టాజీ గుస్టాల్ హుసార్ (స్లోవాక్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి) హెమెస్, కవినా, డెనెక్ స్మిన్నార్ (చెకోస్లావాక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి) నో, అబుర్డ్, లోహుమిల్ సిమాన్, బియాక్, జాన్ పిల్లర్, మదాంపింకోవా, స్లావిక్, జోసెఫ్ స్మర్‌కోవ్‌స్కీ (జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు) లుడ్విక్ స్వాబోడా (అధ్యక్షుడు) జోసెఫ్ స్పాసెక్.

సెక్రటేరియట్ సభ్యులు:— డ్యూబెక్, జోసెఫ్ లెనార్డ్, స్లావిక్, సెకెరా, సడాన్‌స్కీ, ఎర్బన్, స్మిన్నార్, స్వాసెక్, కొవలీసిక్.

పావెల్ రాజీనామా ఆమోదం

ప్రాగ్, సెప్టెంబర్ 1 : చెకోస్లావాకియా దేశీయాంగ శాఖామంత్రి జోసెఫ్ పావెల్ రాజీనామా ఆమోదించడం జరిగిందని, ఆయన స్థానంలో పశ్చిమబోహిమియా కేంద్ర సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జాన్ పెల్నార్‌ను నియమించారని నిన్న ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

నిన్న ప్రధాన మంత్రి జోల్జిచ్ సెర్నిక్ 14 మంది కాంగ్రెస్ ప్రతినిధులు హాజరైన చెకోస్లావాకియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం సమావేశం అనంతరం ఈ ప్రకటన జరిగింది.

పార్టీ నాయకత్వంలో మార్పుల పతకానికి సంబంధించిన నివేదికను ప్రథమ కార్యదర్శి అలెగ్జాండర్ డ్య

నేర నిరోధక ఎన్నికల చట్టం సవరణ బిల్లు

సంయుక్త కమిటీకి సంబంధించి రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: నేరనిరోధక ఎన్నికల శాసనాల సవరణబిల్లును పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశానికి నివేదించాలన్న లోకసభ నిర్ణయాన్ని రాజ్యసభ నిన్న అంగీకరించింది.

మతతత్వ ప్రచారాన్ని, నేరాలు జరగకుండేందుకు జాతీయసమైక్యతా సంఘం చేసిన సిఫారసులలో కొన్నింటిని అమలు పరచే లక్ష్యంతో ఈ బిల్లు రూపొందించబడింది.

భారతీయ శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్, ప్రజాప్రతినిధుల చట్టంలో కొన్ని సవరణలు చేసే అంశాలు యీ బిల్లులో వున్నవి.

బిల్లుపై కొద్దిసేపు జరిగిన చర్చకు జవాబుగా రాజ్యసభలో రాష్ట్ర విదేశీయాంగసంబంధాల మంత్రి శ్రీ సైద్ మీర్ కాసిం సమాధానమిస్తూ, సైన్య పేర్కొన్న ప్రయోజనాలు నెరవేరడానికి ప్రస్తుత శాసనాలు తగినంత కట్టుదిట్టంగాలేవని, మతపరమైన లేఖనుల కారణంగా కొట్లాటలు జరుగుతున్నవని ఎన్నికలలో మతతత్వాన్ని కొందరు ఉపయోగించుకుంటున్నారని చేతోయాలు సమతం మతతత్వ ప్రచారానికి వినియోగించడం జరుగుతున్నదని, ఈ సమస్యలను ఎదుర్కొనడానికి ప్రస్తుత శాసనాలు చాలవని న్యాయశాస్త్ర నిపుణులు కూడా తెలిపారని, అందుకేనే ఈ బిల్లు అవసరమైనదని చెప్పారు.

61 లక్షల టన్నుల ఆహారధాన్యాల సేకరణ

రాజ్యసభలో శ్రీ షిండే వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: 1967—68లో నిండిన సంవత్సరంలో ఇంతవరకు 61 లక్షల టన్నుల ఆహారధాన్యాలు సేకరించినట్లు ఆహార శాఖ సహాయమంత్రి శ్రీ ఎ.సి. షిండే మొన్న రాజ్యసభలో శ్రీ సి.డి. మొట్టికు తెలిపారు.

ఆహారశాఖ, ఆహార సంస్థ, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రపాలిత ప్రాంతాలలో ఆహారధాన్యాలు నిల్వచేసే శక్తి మొత్తం 76 లక్షల టన్నులని శ్రీ షిండే వ్రాత మూలకంగా తెలియజేశారు. మరి 2.96 లక్షల టన్నుల నిల్వకు గిడ్డంగుల నిర్మాణం జరుగుతున్నదని, ఖచ్చితంగా గిడ్డంగులు నిర్మించే విషయం ఆలోచనలో కలదని ఆయన చెప్పారు.

నక్సల్ బరి నాయకులకు శిక్షలు

1 నుంచి 9 సంవత్సరాలవరకు

డార్జిలింగ్, సెప్టెంబర్ 1: నక్సల్‌బరిలో గత యేడాదిలో జరిగిన అల్లర్లకు సంబంధించిపెట్టబడిన కేసుల్లో విచారణముగిసింది. అసిస్టెంట్ సెషన్సు జడ్జి శ్రీ ఎస్. ఆర్. ముల్లిక్ తొమ్మిది మందికి శిక్షలు విధించారు. శిక్షలు పడిన వారిలో ముగ్గురు అగ్రనాయకులు కూడా వున్నారు. ఒక వ్యక్తిని విడుదల చేశారు.

కజమ్‌పుల్లిక్, ప్రేమ్‌లాల్‌పుల్లిక్, చైతన్ బర్మన్, జాత్రుముండాలకు రెండేళ్ళ చొప్పున కఠిన కారాగారవాస శిక్ష విధించారు.

బాబులాల్ ముండా, లేబ్జుకిషన్, మహేజోకిషన్, తుమియాబర్మన్, కిషన్‌లాల్ పుల్ల పోరియాలకు ఒక యేడాది చొప్పున కఠిన కారాగార శిక్ష విధించారు.

తొమ్మిది మంది ముద్దాయిలకు ఒకటి నుంచి 9 సంవత్సరాల వరకు శిక్షలు విధించబడినవి.

రాజదేవోబూరి అనే నిందితునిపై వచ్చిన ఆరోపణలను త్రోసిపుచ్చి విడుదల చేశారు.

సభలు - సమావేశాలు

విజయవాడ, సెప్టెంబరు 1: స్థానిక శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల సమాచార కేంద్రంలో మహాభారతంలోని శాంతి, అనుశాసన పర్వములు శ్రీమాన్ తల్కాళమునాథాచార్య ఘనసాటిగారిచే సెప్టెంబరు 1వ తేదీ నుంచి 40 రోజుల వరకు రాత్రి 7—30 నుంచి 9 గంటల వరకు ఉపన్యాస రూపంలో చెప్పబడును.

ఇడుక్కీప్రాజెక్టులోని జాతీయ రక్షణసంస్థను కిందటివారం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందర్శించారు. అక్కడ శిక్షణ పొందుతున్న యువజనులు ప్రధానితో కలిసి తీయించుకున్న ఫోటో ఇది.

1967 లో పత్రికా రంగపు ప్రగతి

వార్తాపత్రికల రిజిస్ట్రార్ నివేదిక వెల్లడి

1967 లో భారతదేశంలో వివిధ రకాల పత్రికల సంఖ్య పెరిగిందనీ, చెలామణీ మరో రెండు లక్షల ప్రతులకు పెరిగిందని వార్తాపత్రికల రిజిస్ట్రార్ 1967 వార్షిక నివేదిక తెలియజేస్తున్నది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:

1966 లో దేశం మొత్తం మీద 10,977 వార్తాపత్రికలు ప్రచురితం కాగా 1967 లో 11,678 పత్రికలు ప్రచురితమైనాయి. ఇందులో 2363 వార, పక్ష, మాసపత్రికలున్నవి.

కేంద్ర సమాచారమంత్రి శ్రీ కె. కె. షా నిన్న ఈ నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

1967 లో 646 దినపత్రికలు, 2,967 వారపత్రికలు, 972 యితర రకాల పత్రికలు ఉన్నాయి. భాషల వారీగా చూస్తే హిందీలో అన్ని భాషలకన్నా ఎక్కువ (2207) పత్రికలున్నాయి. ఇంగ్లీషు (1958), ఉర్దూ (864) బెంగాలీ (595), మరాఠీ (550), గుజరాతీ (546), మలయాళం (403), తెలుగు (314) కన్నడం (229). మళయాళం (310) పంజాబీ (188), అస్సామీ (123), ఒరియా (86), సింధి (63) పత్రికలకు తర్వాతి స్థానాలు లభిస్తాయి. ద్విభాషా పత్రికలు 691 ఉండగా బహుభాషా పత్రికలు 168 ఉన్నాయి. ఇతర భాషా పత్రికలు 99 ఉన్నాయి.

మహారాష్ట్రనుంచి అన్ని రాష్ట్రాలకన్న ఎక్కువ వార్తాపత్రికలు (1452) వెలువడుతున్నాయి. ఉత్తరప్రదేశ్ (1406), పశ్చిమ బెంగాల్ (1050), ఢిల్లీ (1016) లకు తర్వాతి స్థానం లు వచ్చాయి.

దినపత్రికల్లో ఉత్తరప్రదేశ్‌ది (114) అగ్రస్థానం. నాగభూమినుంచి, హిందూదేశ్, పుదుచ్చేరినుంచి దినపత్రిక ఒక్కటి కూడా వెలువడడం లేదు. ప్రధాన భాషల్లో సంస్కృతంలో ఒక్క దిన పత్రిక కూడా ప్రచురితం కావడం లేదు.

భారతీయ పత్రికల విషయంలో ఆసక్తి దాయకమైన ఒక అంశం ఏమిటంటే దేశంలో 15 ప్రధాన భాషలతో పాటు 39 యితర భాషల్లో కూడా వార్తా పత్రికలు వెలువడుతున్నాయి.

1967 లో 1202 కొత్త పత్రికలు ప్రారంభం కాగా 369 పత్రికల ప్రచురణ ఆగిపోయింది. హిందీలో అన్నింటికన్న ఎక్కువ పత్రికలు (361) ప్రారంభమైనాయి. ఇంగ్లీషు (213), ఉర్దూ (129) లకు తర్వాతి స్థానాలు వస్తాయి. ప్రచురణ ఆగిపోవడం విషయంలో ఇంగ్లీషుది (74) అగ్రస్థానం. తర్వాతి స్థానం హిందీ (57)ది.

దేశంలో మొత్తం 646 దినపత్రికలు 2697 వారపత్రికలు, 961 పక్ష పత్రికలు 3772 మాసపత్రికలు, 799 త్రైమాసిక పత్రికలు 316 ద్వైమాసిక పత్రికలు, లక్ష మూపాల పత్రికలు మొదలైనవి, 124 వార్షిక పత్రికలు ఉన్నాయి.

1967 లో మొత్తం వార్తాపత్రికలు 219 లక్షల ప్రతులు అమ్ముడుపోగా, మహారాష్ట్ర పత్రికలకు (47.9 లక్షలు) యిందులో అగ్రస్థానం లభించింది. మద్రాసు పత్రికలు 36.9 లక్షలు, ఢిల్లీ పత్రికలు 27.5 లక్షలు, పశ్చిమబెంగాల్ పత్రికలు 21.5 లక్షలు, కేరళపత్రికలు 18.3 లక్షలు ఉత్తరప్రదేశ్‌పత్రికలు 17.5 లక్షలు గుజరాత్ పత్రికలు 11.4 లక్షలు ప్రతులు అమ్ముడుపోయాయి. నాగభూమి, అండమాన్, నికోబార్ దీవులనుంచి వెలువడే పత్రికలు అమ్ముడు పోతున్నాయి.

బొంబాయి, మద్రాసు, కలకత్తా, ఢిల్లీల నుంచి ప్రచురితమయ్యే పత్రికలు 1966 లో చెలామణి అయిన మొత్తం పత్రికల ప్రతుల సంఖ్యలో 51.8 శాతం ఉంది.

1967 లో మొత్తం 646 దినపత్రికల్లో 287 పత్రికలు పెద్ద నగరాలనుంచి, 123 చిన్న పట్టణాలనుంచి, 121 రాష్ట్ర రాజధానులనుంచి, 115 మెట్రోపాలిటన్ నగరాలనుంచి ప్రచురితం అయినవి.

ఇంగ్లీషు వార్తాపత్రికల్లో 68.1 శాతం మెట్రోపాలిటన్ నగరాలనుంచి ప్రచురితమైనాయి. ఆతర్వాతి స్థానం బెంగాలీది. 1967 లో అన్నింటికన్న ఎక్కువ చెలామణి అయిన దినపత్రిక కలకత్తానుంచి ప్రచురితమయ్యే 'ఆనందబజార్' (బెంగాలీ) పత్రిక కాగా, తమిళ వారపత్రిక 'కుముదం'కు మిగతారకాల పత్రికల్లో అగ్రస్థానం (3,20,658) ప్రతులు లభించింది.

జమ్మూ కాశ్మీర్‌నుంచి ప్రచురితమయే పత్రికల చెలామణి విశేషంగా (71.1 శాతం) పెరిగింది. రాజస్థాన్‌లో 17.8 శాతం, ఆంధ్రలో 16 శాతం పెరుగుదల గోచరించింది. 1966 లో మాత్రం చెలామణి అయిన పత్రికల ప్రతుల సంఖ్యలో మూడింట ఒకవంతు వారపత్రికలవి కాగా, ఆ తర్వాతిస్థానంలో వరుసగా వారపత్రికలో (27.5 శాతం) దినపత్రికలు (26.7) కు లభించింది.

1966 లో సమిష్టి యాజమాన్యం గల పత్రికా సంస్థలు 57 ఉండగా, 1967 లో వాటి సంఖ్య 62 కు పెరిగింది. ఈ సంస్థలకు చెందిన వార్తాపత్రికల చెలామణి 1966 లో 24.6 శాతం వుండగా, 1967 లో 26.6 శాతంకు పెరిగింది.

వివిధరాజకీయ పక్షాల యాజమాన్యాన ఉన్నట్లు అధికారికంగా ప్రకటించబడినవార్తా పత్రికలు 1967 లో 76 ఉన్నాయి. ఇందులో కాంగ్రెసుకు 35, కమ్యూనిస్టు పార్టీలకు 21, ప్రజాసోషలిస్టు పార్టీలకు 4 ఉన్నాయి. ఇందులో కమ్యూనిస్టు పార్టీ పత్రికలు 65,651 ప్రతులు అమ్ముడుపోగా, కాంగ్రెస్ పత్రికలు 33,875, పి. ఎస్. పి. పత్రికలు 2,387 ప్రతులు అమ్ముడు పోతున్నాయి.

భారత్‌లో దినపత్రికల సంఖ్య క్రమప్రమమున పెరుగుతున్నది.

1966 అంతానికి శతాబ్దం పైగా ఆయుర్దాయం కలిగిన వార్తాపత్రికలు 12 ఉన్నాయి. ఇందులో 4 దిన పత్రికలు 100 సంవత్సరాలకు పైనుంచీ ప్రచురితంబడుతున్నాయి. భాష విషయంకంగా చూస్తే నూరు సంవత్సరాలు నిండినవి ఇంగ్లీషులో 5, గుజరాతీలో 4, ఉన్నాయి. తమిళం, మరాఠీ పోర్చుగీస్ భాషల్లో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.

శతాబ్దం పైగా నిలిచివున్న 12 పత్రికల్లో 4 దిన పత్రికలు కాగా, 5 వార పత్రికలు 2 మాసపత్రికలు ఉన్నాయి.

పత్రికలు అగి పోవడం విషయం చూస్తే, 1966 లో ఆగిపోయిన 62 దినపత్రికల్లో 37 పత్రికలు పుట్టిన 5 సంవత్సరాలకే కాంగ్రెస్‌లో కలిసిపోయాయి. 23 పత్రికలు రెండు సంవత్సరాలలోపునే ఆగిపోయాయి.

మిగతా రకాల పత్రికల్లో రెండు వార్తా పత్రికలు 50 సంవత్సరాల ప్రచురణ అనంతరం నిల్చిపోయాయి.

1967 లో పత్రికలవల్ల 10.70 లక్షల రూపాయల విదేశీమారకం ఆదా అయింది. దినపత్రికల ప్రచురణ విషయంలో చూపబడే అతిశయోక్తులు లోకసు 4,21,283 ప్రతులు మేరకు ఉన్నట్లు లేరింది.

యు. ఎస్. ఐ. వార్తాసంస్థ యిలా తెలియజేస్తున్నది: ప్రభుత్వ పర్యవేక్షణనుంచి వచ్చే ప్రకటనలవల్ల చిన్న తరహా వార్తా పత్రికల్లో అత్యధిక ప్రయోజనం పొందుతున్నాయి.

దినపత్రికలు నిడివిలో 32 నుంచి సిలేబరుబున్నారు. స్టేట్స్‌మెన్ (కలకత్తా) పత్రికలో 52 జర్నలిస్టులతో సహా మొత్తం 1254 మంది సిబ్బంది వుండగా, హిందూ (మద్రాసులో) 161 మంది జర్నలిస్టులు ఉన్నారు.

మార్క్సిస్టు శిబిరాల్లో గెరిల్లా పోరాటంపై సినిమా ప్రదర్శన

కేరళ శాసనసభలో నంబూద్రిపాద్ ధృవీకరణ

త్రివేంద్రం, సెప్టెంబరు 1: కేరళరాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో కొన్ని ప్రదేశాలు చిత్ర ప్రదర్శనలలో వియత్నాంలో గెరిల్లా పోరాటం చలన చిత్రాలు ప్రదర్శిస్తున్న మాట వాస్తవమేనని, భారతదేశంలో దవుత్య సంబంధాలు గల కొన్ని దేశాలు యీ చలన చిత్రాలను సరఫరా చేస్తున్నవని కేరళ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిన్న ధృవీకరించారు.

వియత్నాంలో గెరిల్లా చలనచిత్రాలు మార్క్సిస్టు వాలంటీర్ల శిబిరాలలో ప్రదర్శిస్తున్నట్లు, కొన్ని మళయాళ దినపత్రికలలో ప్రచురితమైన వార్త ప్రభుత్వ దృష్టికి వచ్చినదా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. టి. జార్జి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పై విధంగా సమాధానం చెప్పారు.

మార్క్సిస్టు పబ్లిసిటీ కార్యదర్శులకు గెరిల్లా శిక్షణ యివ్వడానికే యీ చలనచిత్రాలు ప్రదర్శిస్తున్నారా? ఈ చిత్రాలను బహిష్కరిస్తారా? అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కరుణాకరన్ ప్రశ్నించారు.

మార్క్సిస్టు కార్యకర్తలకు గెరిల్లా యుద్ధతంత్రాలు నేర్పడానికే యీ చలనచిత్రాలు ప్రదర్శిస్తున్నారా? ఈ చిత్రాలను బహిష్కరిస్తారా? అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కరుణాకరన్ ప్రశ్నించారు.

ప్రదర్శనాల అధికారాలకు పుట్టిన చోటే వియత్నాంలో జరుగుతున్నదే పోరాటమని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

రాష్ట్రంలోని కొండ ప్రాంతాలలో మార్క్సిస్టులకు తుపాకుల శిక్షణ యివ్వబడుతున్న మాట నిజమేనా అని శ్రీ కరుణాకరన్ అడిగారు.

కొన్ని రోజులక్రితం తాను జబ్బుపడివున్న సమయ వార్త ఏంత నిజమో యీ వార్తలో అంతే నిజమని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

వియత్నాంలోని నిరోధిత పోరాటం పంటిని నెరవేర్చడానికి కూడా జరుగుతుందా అని తిరువాంకూరు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జాన్ జాకబ్ ప్రశ్నించారు.

తమ పార్టీ ఏమి చేయాలి ఏమిటని ప్రకటనలు చేసి అడుగుతూనే వున్నారే వున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఎలక్ట్రానిక్స్ సంస్థ ఉద్యోగుల కరవు భత్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 1: 1967 జూన్ మొదటి తేదీ నుంచి భూమిడి పరిశ్రమల కార్పొరేషన్ లిమిటెడ్ ఇండియా లిమిటెడ్ ఉద్యోగులు 31 మందికి అదనపు కరువు భత్యం యివ్వబడుతుంది. ఇది రూ. 15 నుంచి రూ. 35 వరకు ఉంటుంది.

రేడియో సిగ్నల్స్ సమస్యలో ఉన్నవి సంస్థలలోనే అత్యధికం కమిటీలు. ఉద్యోగుల సంఘం ప్రతినిధి, యూనియన్ ప్రతినిధులు సంతకాలు చేశారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అక్టోబరు 28 నుంచి నవంబరు 2వ తేదీవరకు జపాన్‌లో అధికార పర్యటన జరుపుతారు.

జంట నగరాలకు బియ్యం దిగుమతి

పర్మిట్లు విరివిగా జారీ చేయాలని శ్రీ సత్యనారాయణ గుప్తా విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 1: జంట నగరాలలో రేషనింగ్ తొలగించిన తరువాత తెలంగాణాలో నిజామాబాద్ మినహా మిగతా 8 జిల్లాల నుంచి బియ్యం దిగుమతి చేసుకొనుటకు బియ్యం వ్యాపారస్థులు తాయతత్తులా కృషి చేశారనీ, అయితే ఈ ప్రాంతాల నుంచి జంట నగరాలకు బియ్యం దిగుమతికి కొన్ని సందర్భాలలోనే పర్మిట్‌లు ఇవ్వబడినవనీ ఆంధ్రప్రదేశ్ ధాన్యం, విత్తనాల వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణగుప్తా మొన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వర్షాల పరిస్థితి ప్రతికూలంగా ఉండటం మూలంగా, నిజామాబాద్ జిల్లా నుంచి, ఆంధ్ర ప్రాంతం నుంచి తెలంగాణాకు ధాన్యం దిగుమతిపై గల ఆంక్షలు ప్రభుత్వంతొలగించటానికి ఇష్టపడక పోయే పక్షంలో కక్షణమే, జంట నగరాలకు దిగుమతి నిమిత్తం పర్మిట్‌లను ఉదారంగా జారీ చేయాలని కలెక్టర్లకు ఉత్తర్వు లివ్వాలని శ్రీ గుప్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బియ్యం ఎక్కువగా వినియోగం జంట నగరాలలో జరుగుతున్నది కాబట్టి పర్మిట్‌లను ఎక్కువగా జారీ చేయటం అవసరంఅని ఆయన పేర్కొన్నారు.

కలెక్టర్లు, సహచరులతో, చౌక దుకాణాల ద్వారా మార్కెట్టులోనికి బియ్యం ఎక్కువగా విడుదల చేయాలని నిర్ణయించినందుకు శ్రీ గుప్తా తమ ప్రకటనలో హర్షం ప్రకటించి, జంట నగరాలలో కూడా మొదటి రకం, నష్టరకం బియ్యం అదనంగా సప్లయి జరుగవచ్చునని పేర్కొన్నారు.

ధరల కంట్రోలు గాని, రేషనింగు గానీ తిరిగి ప్రవేశపెట్టాలని సూచన చేయుటకు తగిన సమయం కాదనీ దానివలన పరిస్థితి ఏ మాత్రం మెరుగు కాదనీ, పేర్కొని మార్కెట్టులోకి అవాంతరపు నిల్వలు తరలించటం ఉత్తమ పరిష్కార మార్గం అని పేర్కొన్నారు. ఇందువలన ధరలు స్థిరీకరించబడటం, ధాన్యం బాగా లభ్యం కావటం జరుగుతుం దన్నారు.

వర్తకులు బియ్యం నిల్వలు ఎక్కడ అయినా సరే దిగుమతి చేసుకొని గరిష్ఠమైన పోటీ ధరలకు వినియోగదారులకు అమ్ముటకు గట్టి కృషి చేయ గలరని ఆయన ప్రభుత్వానికి హామీ యిచ్చారు.

వర్తకులవద్ద ధాన్యం దొంగ నిల్వలు లేవనీ, వారు 15 రోజులకోసారి రిటర్న్స్ పంపించుటకు ఇందులు తార్కాణమనీ ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలు నిల్వచేసి ఉంచకపోతే, అమ్మకానికి సిద్ధమయినంత త్వరలో విడుదల చేయాలని వర్తకులకు శ్రీ గుప్తా విజ్ఞప్తి చేశారు.

—:o:—

కేంద్ర నిల్వలకు ఈ ఏడాది ఇక బియ్యం పంపేదిలేదు

ముఖ్యమంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: కేంద్ర ప్రభుత్వ ధాన్యం నిల్వలకు ఇప్పటినుంచి నవంబరుమాసం వరకు ఆంధ్రప్రదేశ్ అందజేయవలసిన 4 లక్షల టన్నుల బియ్యంలో 3 లక్షల టన్నులవరకు పంపడం జరిగిందనీ, రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర దుర్భిక్షం దృష్ట్యా కేంద్ర నిల్వలకు ఇక బియ్యం పంపే వీలులేదనీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

వచ్చే ఏడాది కేంద్ర ఆహార నిల్వలకు ఆంధ్రప్రదేశ్ ఎంతమాత్రం బియ్యం పరఫరా చేయబాలదని కూడా ఈ సంవత్సరంవారి స్థితి దృష్ట్యా ఆయన స్పష్టం చేశారు.

కృష్ణా, గోదావరి డెల్టాలలో పరిస్థితి కొంత మెరుగున ఉన్నా, రాష్ట్రం యావత్తు కూడా తీవ్ర అనావృష్టికి లోనైందనీ, పెన్నార్ డెల్టా కూడా దుర్భికానికి గురియైందనీ ముఖ్యమంత్రి చెప్పారు. పెన్నార్‌నుంచి నీరు సరఫరా అయ్యే సర్వసిద్ధ కనిగిరి రిజర్వాయర్‌లో చుక్కనీరు లేకుండా పోయిందన్నారు. సెప్టెంబరు మాసంలో వర్షాలు పడవచ్చునని ఆశిస్తున్నామని లేకపోతే పరిస్థితి విషమిస్తుందనీ తెల్పినట్లు.

ఆంధ్రప్రదేశ్ కేంద్రాన్ని జొన్నలు, పెద్దమాత్రలు కోరుతున్నదిగానీ, బియ్యం అడగడంలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

గత సంవత్సరం బీహార్‌లో క్షామం వచ్చినప్పుడు సేకరించిన కొన్ని రిగ్గులు అక్కడ ఉన్నట్లు తెలియవచ్చిందని చెబుతూ, వాటిలో కొన్నింటిని ఆంధ్రకు సరఫరా చేయవలసిందిగా బీహార్ గవర్నర్‌కు వ్రాయవలెనని ఆయన ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులను బీహార్ పంపగలమని కూడా ఆయన చెప్పారు.

అఖిల భారత శాయి సమాజ్
(రిజిస్టర్డ్)
మైలాపూరు, మద్రాసు-4. (ఫోన్: 74784)
శ్రీ శాయిబాబా మహా సమాధి
50 వ వార్షికోత్సవములు
తేదీ 22-9-68 నుండి 7-10-68 వరకు
అర్చన: తేది 23-9-68 నుండి 10 రోజుల వరకు— ఉదయము & సాయంత్రం. టిక్కెట్ 1 కి రు. 6/- ప్రసాదంతో వెండి లాకెట్ యివ్వబడును. స్వర్ణ పతకాలు-పోటీల అర్చన: 2-10-68 మధ్య 12 గంటలకు. టిక్కెట్ 1కి రు. 50. ప్రసాదంతో బంగారు లాకెట్ ఇవ్వబడును. ప్రతిరోజు ప్రత్యేకపూజ, అభిషేకం వగైరా ఏర్పాటుచేయబడును. మహాసమాధి దినము: 2-10-68, ఆరాధన, బీదలకు అన్నదానం పూజ్యులైన నరసింహస్వామి ఆరాధన: 7-10-68. అఖిలభారత భాగవత మేళా: 1-10-68 నుండి 5-10-68 వరకు. శ్రీగోపాలకృష్ణ భాగవతస్వామి అధ్యక్షతనహింతురు. ఇండియాలంతటినుండి భజన పార్టీలు పాల్గొనగలవు.
వివరములకు: సెక్రటరీ, ఆల్ యిండియా శాయి సమాజ్ (రిజి), మద్రాసు-4.

అంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

షార్ట్ టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు దేవ్వేరుగా నిర్ణీత షెడ్యూలులో సీలువేసిన టెండర్లు మూసివేసిన టెండింగ్ ఇంజినీర్, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం—2 వారిచే 27—9—1968 తేదీ సా: 3 గంటలలోగా కోరబడు చున్నవి.

టెండరు షెడ్యూలు 7—9—68 నుంచి లభించును.

క్ర.సం.	టెండరు నోటీసు నెంబరు	పని వివరము	కాంట్రాక్టు తరహా	సుమారు విలువ	ధరావతు	టెండరుడాకుమెంటు వెల
				రు	రు	రు.పై
1.	18/68—69	విశాఖపట్నంలోని ఎ.పి. ఎస్.ఇ. బోర్డు సూపరింటెండింగ్ ఇంజినీర్‌వారి కార్యాలయ భవనమునకు ప్రహరీగోడ నిర్మించుట.	కె.2	51,400	1285	5—15
2.	19/68—69	విశాఖపట్నంలోని ఎ. పి. ఎస్.ఇ. బోర్డుసూపరింటెండింగ్ ఇంజినీర్‌వారి కార్యాలయ భవనమునకు రోడ్లు ఏర్పరుచుట.	కె.2	10,000	250	5—15

టెండరు డాకుమెంట్లు కావలసినవారు వాటిఖరీదును చిప్‌లకౌంటెంట్, ఆపరేషన్, విశాఖపట్నంవారికి విశాఖపట్నంలోని స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియాలోగాని లేదా ఏదైనా షెడ్యూల్డు బ్యాంకులోగాని చెల్లింపబడునట్లు, డ్రా చేసిన క్రాస్‌చేసిన డిమాండు డ్రాఫ్టును దాఖలు పర్చి గాని లేక చిప్ అకౌంటెంట్, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం—2 వారికి పనిదినాల లేక మనీ ఆర్డరుద్వారా 25—9—68 మ: 3 గంటలలోగా చెల్లించిగాని, టెండరు డాకుమెంట్లను సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి కార్యాలయము, ఆపరేషన్‌సర్కిల్, గంజాయి జంక్షన్, విశాఖపట్నం—2 నందు నుంచి తీసుకొనవచ్చును.

టెండర్లను గడువుతేదీ అనగా 27—9—68న సా: 4 గంటలకు హాజరులోవున్న టెండరర్లయెదుట తెరువబడును. టెండరు సెట్టుపోస్టుద్వారా పంపినపుడు, అవి చేరుటలో ఆలస్యమునకుగాని లేక వాటికి సంభవించు నష్టమునకుగాని ఈ డిపార్టుమెంటు ఎంత మాత్రము బాధ్యత వహించదు.

ఎట్టి పరిస్థితులలోను టెండరు డాకుమెంట్లఖరీదును తిరిగి యివ్వరు. పూర్తి ధరావతుకుగాను డిమాండు డ్రాఫ్టు జతపర్చి పంపని టెండర్లను మరియు డిమాండుడ్రాఫ్టు జతపర్చిన విషయము కవరు పై భాగమున స్పష్టంగా వ్రాయకున్నను వరుసటెండరు విప్పినూడకనే తిరిగి పంపివేయబడును.

విజయమొందిన టెండరు అగ్రిమెంటు వ్రాసుకొనుటకు స్టాంపు పేపరుకు గాను రు: 2—30ను చెల్లింపవలెను.

ఏ కారణము తెలియ పర్చకనే ఏ టెండరునుకాని లేక అన్నింటిని నిరాకరించుటకు ఈ క్రింది సంతకపుదారునివే హక్కు రిజర్వు చేసుకొనడమైనది.

Phone 3307
Grams: Vidyatsaka
Visakapatanam
Date: 26-8-68

(సం) టి. రమణరావు,
సూపరింటెండింగ్ ఇంజినీర్.

ఉదయమందలి తాజాదనము గంటల కొలది వుండేలా చేసుకోండి...

దానికి కావలిసినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్! ఉదయం స్నానానంతరం పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను వొళ్లంతా జల్లుకొంటే తాజాదనము, హాయిని గంటల కొలది పుంచుతుంది. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ యొక్క తేలికైన పరిమళము వొంటి మీద రోజంతా నిలిచి వుంటుంది. చెమటను త్వరగా పీల్చే గుణము గల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ మండే ఎండలో, ఉక్కబోసే వాతావరణములో మిమ్మల్ని వేడ చేర్చి, తాజాగా, హాయిగా, పరిమళంతో పుంచుతుంది. సంవత్సరమంతా అన్ని వాతావరణములలోను మీరు వాడదగినది పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్!

పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ —
ఎంతో మెత్తటి మేలు రకం టాల్క్!
పి.పి.ఎల్. - పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

దినఫలాలు

నూతన వ్యవహారాలకు సెప్టెంబరు సోమవారం తిథిమంచిది. ఉదయం 6—17 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు. 3మంగళవారం ఉదయం9—21వరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. ప్రయాణాలకు సెప్టెంబరు 2 సోమవారం తిథి మంచిది. ఉదయం 6—17 వరకు నక్షత్రం మంచిది (అంబయోగం మంచిది కాదు) తరువాత మంచిదికాదు(ఉత్పాతయోగం మంచిదికాదు) 3 మంగళవారం ఉదయం 9—21 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిదికాదు. నక్షత్రం సామాన్యం (మానస యోగం మంచిది) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మ దిన ఫలం : సెప్టెంబరు 2 ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనకు తగిన అవకాశాలు అభించడంవలన ఆదాయం పెరుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటలకు లొంగిపోవడంవలన యిబ్బందులకు గురికాగలరు. ఉద్యోగంలో మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చి సర్దుకొంటారు. తీర్థయాత్రలుచేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

2-9-1968 సోమవారం

శక సం. 1890 భాద్రపద మాసం 11

మేషం

వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృషభం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది . ఆరోగ్యం బాగా ఉండదు. అధిక వ్యయం జరుగుతుంది. మృగశిర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.సాంఘికకార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్ద్రా నక్షత్ర జాతకులకు: మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది. ఇతరులమీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఆశ్లేషా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సామాజముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. బంధుమిత్రులను కలుసుకొంటారు. పుబ్బానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కన్య

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. చిత్తా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వ్యాపారంలో అనుకూలవార్తలను వింటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. స్వాతీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు

వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తి చేయడం మంచిది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

ఆదాయం మాట యెలాగ ఉన్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. విలాస వస్తువులు కొంటారు. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మ. శ.

ఆకాశవాణి

మంగళవారం, సెప్టెంబరు 3

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 విజయవాడవలె 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి 8.30 వాద్యగోష్ఠి.

సా. 12.30 కార్మికుల కార్యక్రమము 1.40 చిత్రసీమ .

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 పద్యపఠనము 7.30 చిత్రసీమ 8.00 మీరు కోరిన పాటలు 8.30 గానసుధ 9.30 రాగవీథి 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

మ. 2.00 తబ్లా 2.20 తబ్లా 2.30 స్త్రీల కార్యక్రమము.

సా. 7.30 వేణువు 8.40 తుంబి 9.00 చిత్రపటోసే 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 సాంఘిక సమస్యలు 7.15 అధికార్ల సదస్సుంగారావు 7.45 సంగీతశిక్షణ

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 జనరంజని

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణకాలక్షేపం 6.30 కబ్బలత 7.15 పంటసీమలు 8.00 లలితసంగీతం 8.15 భరతుని నాట్యశాస్త్రము 8.40 ప్రాదేశిక్‌సుగంసంగీత్ 9.15 ఢిల్లీ నుండి రిలే 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 గాత్రం 8.45 గీతమంజరి 9.15 వీణ 9.45 గాత్రం 10.30 మధుర గీతం .

మ. 12.00 వీణ 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం

సా. 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 9.15 గాత్రం 11.00 జనగణమన.

(మిగతా 1వ కాలంలో)

దుకాణాల సవరణ చట్టంవల్ల ఇబ్బందులు

పరిశీలనకు మంత్రి నారాయణ రెడ్డి హామీ

విజయవాడ, సెప్టెంబరు 1—దుకాణాలు వాణిజ్య సంస్థల సవరణ చట్టంలోని కొన్ని నిబంధనలవల్ల వర్తకులకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొంటూ తమకు వినతిపత్రాలందుతున్నవని, ప్రభుత్వం వీటిని పరిశీలించి సాధ్యమైన చర్య తీసుకొనగలదని రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డి నేడిక్కడ హామీ ఇచ్చారు.

స్థానిక టోకు బట్టల వర్తక సంఘము గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో శ్రీ నారాయణ రెడ్డి నేటి సాయంత్రం మాట్లాడుతూ, ప్రభుత్వం చేసే శాసనాలు ప్రజల సౌకర్యంకోసమేనని, ప్రజలకు సవరణలవల్ల ఏదైనా ఇబ్బందులు వుంటే ప్రభుత్వం తప్పక పరిశీలిస్తుందని అన్నారు.

సెప్టెంబర్ 5వ తేదీన హైదరాబాద్‌లో వర్తక సంఘాలు, గుమస్తాల సంఘాలు, కార్మిక ప్రతినిధుల సమావేశం ఏర్పాటు అయిందని, ఈ సమావేశంలో ఈ సవరణ చట్టంలోని బాధక భాగాలను గురించి చర్చించి ఆ మీదట చర్య తీసుకొనడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో మొత్తం 10 లక్షలమంది దాకా గుమస్తాలు వున్నారని వారి కష్టసుఖాలు దృష్టిలో పెట్టుకొని చట్టంలో సవరణలు తేవడం జరిగిందని ఆయన అన్నారు.

దుకాణాలకు సోమవారం సెలవు వుండాలని చేసిన నిబంధనవల్ల తమకు ఇబ్బంది కలుగుతుందని, ఆదివారమే సెలవుదినంగా వుండాలన్న వర్తకుల కోర్కెను గురించి ఆయన ప్రస్తావిస్తూ మొత్తం ప్రజలందరికీ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని సోమవారం సెలవు దినంగా శాసన సభ నిర్ణయించిందని అన్నారు. వర్తకులకు కలిగే ఇబ్బంది దృష్ట్యా ప్రభుత్వం పరిశీలన జరపగలదన్నారు.

రాష్ట్రంనుంచి సుమారు 46 కోట్ల మేరకు వస్తువులు ఎగుమతి చేస్తున్నామని ఈ ఎగుమతులను బాగా పెంపొందించడానికి వర్తకులు కృషి చేయాలని అన్నారు. వాణిజ్య రంగంలో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు కలదని ఆయన వివరించారు.

బట్టల వర్తకంలో బొంబాయి తర్వాత విజయవాడ పేరెన్నికగన్న కేంద్రమని, వర్తకులు ఇంకా అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు.

ప్రారంభంలో శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు స్వాగతం చెబుతూ మంత్రి శ్రీ నారాయణరెడ్డి కార్మిక శాఖను సమర్థంగా నిర్వహిస్తున్నారని, దుకాణాల సవరణ చట్టంలో కొన్ని నిబంధనలవల్ల వర్తకులకు కలిగే ఇబ్బందులను పరిశీలించి, వాటి నివారణలో తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

ఆయన సంఘం తరపున మంత్రికి వినతిపత్రం సమర్పిస్తూ దుకాణాలకు ఆదివారం సెలవు ఇవ్వాలని లోగడ చట్టంలో వుందని ఇప్పుడు చట్టాన్ని కొత్తగా సవరించినప్పుడు సోమవారం సెలవుగా మార్చారని, దీనివల్ల వర్తకులకు చాలా ఇబ్బందులు కలుగుతాయని వివరించారు.

బ్యాంకులకు శనివారం మధ్యాహ్నం, ఆదివారం సెలవు అని, దుకాణాలకు సోమవారం సెలవు ఇస్తే వర్తకులు చాలా ఇబ్బందులకు గురి అవుతారని, ఆయన చెప్పారు. ఒక్క ఆంధ్రలోనే దుకాణాలకు సోమవారం సెలవు దినంగా నిర్ణయించారని, మంత్రి దీనిని పరిశీలించి ఆదివారం సెలవు దినంగా కొనసాగేటట్టు చేయాలని ఆయన కోరారు.

గుమస్తాల నియామకం విషయంలోను, పనిగంటల విషయంలోను వర్తకుల ఇబ్బందుల పరిశీలించి, తగు సర్దుబాట్లు చేయాలని

గుమస్తాలు శ్రీ [illegible] 20 [illegible]

కరువు ప్రాంతంగా వరంగల్ జిల్లా

పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడు: సహాయ కార్యక్రమాలను విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

వరంగల్, సెప్టెంబరు 1: వరంగల్ జిల్లాను సత్వరమే క్షామపీడిత ప్రాంతంగా ప్రకటించి గంజికేంద్రాలు, పశుగ్రాసం, సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంవారు తీర్మానించారు.

సమావేశానికి అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు. గత సంవత్సరం కాలదోషం పట్టిన మొత్తాలను స్వర్గస్థులైన పి. నరసింహారావు గారికి వినియోగించవలసిందిగా మరొక తీర్మానంలో పేర్కొన్నారు.

వివిధ సహాయ కార్యక్రమాల ద్వారా అనావృష్టిని విరుగొట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టరు శ్రీ టి. వేదాంతం సభ్యులకు చెప్పారు. నీటి పారుదల వనరుల మరమ్మతులు, భూగర్భ జలాలకోసం కృషి, రిగ్గులద్వారా త్రవ్వకం, భూసార పరిరక్షణ మొదలయిన చర్యలు తీసుకొంటారన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో పనిపాటల కోసం తగు సహాయ కార్యక్రమాలను సెప్టెంబరు నుంచి ప్రారంభిస్తారన్నారు. ధరలను అరికట్టడానికి మూడువేల టన్నుల బియ్యం, అయిదువందల టన్నుల పైలో, వేయి టన్నుల జొన్నలు సిద్ధంగా ఉన్నాయన్నారు. అవసరమైన చోట్ల చౌక దుకాణాలు ప్రారంభిస్తారు. తిండిగింజలను సక్రమంగా నిర్వహించడంలోను, పంపిణీ చేయడంలోను అధికారులు అనధికారులు సహకరించాలని ఆయన కోరారు.

నిజామాబాద్‌లో అనావృష్టి

నిజామాబాద్, సెప్టెంబరు1: నిజామాబాద్ జిల్లాలోని బోధన్, నిజామాబాద్, ఆర్మూర్, బాన్సవాడ తాలూకాలలో కొన్ని గ్రామాలలో ఇంతవరకు వ్యవసాయ కార్యకలాపాలు జరుగలేదని స్వతంత్ర పార్టీ కార్యకర్త శ్రీ కొనరాజు వెంకటరత్నం తెలియచేస్తున్నారు. వర్షాభావం వల్ల పూడ్చినచేలు రెగుళ్లకు గురవుతున్నాయి.

కుంటలకింద చెరువుల కింద సాగు అయే భూములకు నీరు అందక నాట్లు కాలేదు.

నిజామాబాద్ జిల్లాను కూడా అనావృష్టి ప్రాంతంగా ప్రకటించి సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని శ్రీ వెంకటరత్నం గారన్నారు.

ఫాదర్ ఫ్రెజర్‌కు ఆశ్రయం తగదు

రాష్ట్రప్రభుత్వానికి గుంటూరు జనసంఘం హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 1: జాతీయదృక్పథ చర్యలకు మహారాష్ట్ర ప్రభుత్వంచే బహిష్కరింపబడిన ఫాదర్ ఫ్రెజర్‌కు ఆంధ్రలో ఏ విధమైన రాయితీ యివ్వడం సహించరాని విషయమని గుంటూరు పట్టణ భారతీయ జనసంఘం తీర్మానించింది. ఫాదర్ ఫ్రెజర్‌కు ఆంధ్రలో నివసించుటకు అవకాశం కల్పించ వలదని అట్టి అవకాశం కల్పించేట్లయితే తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆ తీర్మానంలో హెచ్చరించారు.

సమావేశానికి రాష్ట్ర జనసంఘం సహాయ సంఘటనా కార్యదర్శి శ్రీ కొర్లిమర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

చౌకస్వీకేటయాలో లక్ష్య, కమ్యూనిస్టు కూటమి రాజ్యాలు జరిపిన దురాక్రమణను ఖండిస్తూ మరో తీర్మానం చేశారు.

అవనిగడ్డ సబ్ జిల్లాకు దస్తావేజు లేఖరుల సంఘం

అవనిగడ్డ, సెప్టెంబరు1: అవనిగడ్డ సబ్ డిస్ట్రిక్టు దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుల సమావేశం దివీసీమ నైజాంనిజాం చేనాకుంటి హాలులో జిల్లా అధ్యక్షులు శ్రీ ఆర్కూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన శ్రీ [illegible] వెంకటసుబ్బారావు అధ్యక్షతలో జరిగింది. ఈ క్రింది తీర్మానాలు కార్యనిర్వాహక వర్గం నిర్ణయించింది. అధ్యక్షులు శ్రీ మల్లా [illegible] పరమేశ్వరరావు (నందిగడ్డ) ఉపాధ్యక్షులు శ్రీ [illegible] నాగేశ్వరరావు [illegible] కార్యదర్శి : శ్రీ ముట్నూరి లక్ష్మీ [illegible]బరావు (కోడూరు) సహాయ కార్యదర్శి శ్రీ బాదర్ల జనార్దనేశ్వరరావు(ని. కొత్తపాలెం) [illegible] కోశాధికారి

కౌత్తగూడెంలో వేద విద్యా పరిషత్

కౌత్తగూడెం, సెప్టెంబరు 1: కౌత్తగూడెం పట్టణంలోని వేద విద్యా పరిషత్తు సర్వ సభ్య సమావేశం శ్రీ ముసునూరి అచ్యుత రామశాస్త్రి అధ్యక్షతన జరిగింది. పరిషత్తు కార్యదర్శి శ్రీ ఎస్. పూర్ణచంద్రరావు పరిషత్ నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

1968—69 సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకోబడింది.

అధ్యక్షులు : శ్రీ ముసునూరి అచ్యుత రామశాస్త్రి, ఉపాధ్యక్షులు : శ్రీయుతులు కూచిభట్ల చంద్రశేఖరశర్మ, వి.రామచంద్రన్, కె. వేణుగోపాల్, కార్యదర్శి : శ్రీ నిమ్మగడ్డ పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శి : శ్రీ కోట సుబ్బారావు,కోశాధికారి:శ్రీవేమూరిమూర్తేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా మరి ఏడుగుర్ని ఎన్నుకొన్నారు.

విద్యార్థి సంఘ ఎన్నికలు

శ్రీ రామచంద్ర అర్బన్ సైన్సు కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికలు ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీలాసపతి అధ్యక్షతన జరిగాయి. ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు : శ్రీ కె. రామారావు, ఉపాధ్యక్షుడు : శ్రీ ఎ. కామేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ మహమ్మద్ రాజుమహమ్మద్, సంయుక్త కార్యదర్శి : శ్రీ జి. నరసింహారావు. (స్వ.వి.)

అనుమునిలంకవద్ద ఎర్రకాల్వకు ప్రాజెక్టు

నల్లజర్ల పంచాయతీసమితి సమావేశంలో తీర్మానం

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 1: నల్లజర్ల పంచాయతీసమితి కార్యాలయంలో పశ్చిమగోదావరిజిల్లా అభివృద్ధిమండలి సమావేశం జిల్లాకలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షతను జరిగింది. దీనికి ముందు, సమితి అధ్యక్షులు శ్రీ కంటమని శ్రీనివాసరావు అధ్యక్షతను నల్లజర్ల పంచాయతీసమితి అత్యవసర సమావేశం జరిగింది.

ఈ సమితి అత్యవసర సమావేశములో తాడేపల్లిగూడెం తాలూకాలోగల మెట్టప్రాంతాలలో గత 4 సం.నుండి అనావృష్టికి గురి అవుతూ ప్రజలు ఇక్కట్లకు లోనగుచున్నందున వెంటనే "మిత్రాకమిటీ" వారి సిఫార్సు ననుసరించి ఎర్రకాల్వపై అనుమునిలంకవద్ద ప్రాజెక్టు నిర్మాణమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, కేంద్రప్రభుత్వములు చేబట్టవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

అనావృష్టికి గురియై పంటలు పోయిన కారణముచే ఈ సమితికి చెందిన మెట్ట గ్రామములైన దూబచర్ల, నల్లజర్ల, మారెళ్ళమూడి, ఆపపాడు, ప్రకాశరావుపాలెం, పోతవరం, అనుమునిలంక, చీపురుగూడెం, అనంతపల్లి, చోడవరం, తెలికిపర్రు, జగన్నాథపేట, వెంకట్రామన్నగూడెం, కూనవరం , వీరంపాలెం, కొమ్ముగూడెం, కడియద్ద, కొండ్రప్రోలు, కుంచనపల్లి, ఆరుగొలను, మాధవరం, అప్పారావుపేట, జగన్నాథపురం, చెల్లమిల్లి, ఉంగటూరు, నల్లమాడు, గోపీనాథపట్నం, గుండేపల్లి, తాడేపల్లి, ప్రత్తిపాడు, గ్రామాలకు పూర్తిరెవిషన్ మంజూరు చేయవలసినదిగా కలెక్టరువారిని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించారు.

వెంటనే కరువు నివారణ పనులు చేపట్టి, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించనియెడల తీవ్రదుష్పరిస్థితులు ఏర్పడి ఆకలిచావులు కూడ సంభవించగలవని పేర్కొన్నారు.

లోగడ ప్రారంభింపబడి, అసంపూర్తిగా నిలిపివేయబడిన పనులను, బావులు తోలు చేయుట, బోర్లువేయుట, మైనర్ ఇరిగేషన్ చెరువులలో బోర్లువేయుట, మరమ్మతులు చేయుటవంటి వాటిని ప్రస్తుత అనావృష్టి పరిస్థితులదృష్ట్యా తిరిగి చేపట్టి, పూర్తిచేయుటకు వలసిన ఉత్తర్వులను జారీ చేయించవలసినదిగా కలెక్టరువారిని కోరుచూ తీర్మానించారు.

చౌకడిపోలద్వారా ఆహారపదార్థాలను ప్రజలకు సరఫరా చేయవలసినదిగా కోరారు.

జిల్లా అభివృద్ధిమండలి సమావేశానికి జిల్లావ్యవసాయ, పశుపోషణ, సహకారసంఘాల, పరిశ్రమల, పంచాయతీల, జనసంబంధశాఖల అధికారులు, ఏలూరు ఆర్. డి. ఒ., జిల్లా పరిషత్ కార్యదర్శి, ఏలూరు ప్రాజెక్టు ఆఫీసరు మరియు ఇరిగేషన్ శాఖాధికారులు, విద్యుచ్ఛక్తి శాఖ అసిస్టెంటు ఇంజనీరులు, తాడేపల్లిగూడెం తహసీల్దారు, తాడేపల్లిగూడెం భూమితనఖా బ్యాంక్ సిబ్బంది, వివిధ గ్రామపంచాయతీల సర్పంచ్‌లూ, రైతులూ, స్థానిక శాసన సభ్యులు, తదితర బ్లాక్‌సిబ్బందితోసహా 300 మంది హాజరైనారు.

ఈ సమావేశ ప్రారంభంలో శ్రీ అల్లూరి కృష్ణారావు, (స్థానిక శాసనసభ్యులు, ఈ సమితి సభ్యులు) గ్రస్తుత దుర్భిక్ష పరిస్థితిని గురించి, సమితిలో చేబట్టవలసిన కార్యక్రమాల ఆవశ్యకతను గురించి, యిటీవల చేపట్టిన 17 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యములు కలిగించే పథకముద్వారా సాధించిన వివరాలను తెలియచేశారు.

శ్రీ కంటమని శ్రీనివాసరావుగారు ప్రస్తుతము సమితి ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలియచేశారు.

శ్రీ కె. సుబ్రహ్మణ్యం జిల్లా కలెక్టరు సమావేశ ప్రారంభంలో నల్లజర్ల సమితిలో ఇటీవల డెపాగ్ పద్ధతిలో పరిసరాలమళ్లు పెంచడం, రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు రైతులు, భూమితనఖా బ్యాంకుద్వారా ఎక్కువ మొత్తాలను మదుపు పెట్టి గ్రామాలకు విద్యుత్ సౌకర్యాలు పొందటంవంటి పథకాలు చేపట్టడంలో యావదాంధ్ర రాష్ట్రంలోనూ ముందడుగు వేసి ప్రభుత్వముయొక్క ప్రత్యేక ప్రశంసలను పొందగలిగిందని తెలియజేశారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ అల్లూరి కృష్ణారావు కృషిని ప్రశంసించారు.

ఈ జిల్లా అభివృద్ధి మండలి ప్రప్రథమంగా ఈ సమితిలో సమావేశమైన ఈ సందర్భంలో సమితికి చెందిన అన్ని గ్రామాల నుండి రైతులు ఆయా గ్రామాల సర్పంచ్‌లూ కలెక్టరుకు వారివారి గ్రామాల సమస్యలను తెలుపుతూ అధికోత్పత్తికి దోహదమయ్యే వివిధ పథకాలను చేపట్టవలసినదిగా కోరుతూ, విజ్ఞప్తి పత్రాలను సమర్పించి చర్చలు జరిపారు.

కోరికలన్నీ సావధానంగా కలెక్టరు విని పరిశీలించి తగిన చర్యలను సత్వరంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు.

నల్లజర్ల బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎన్.వి.ఎస్. సూర్యనారాయణరాజు వందన సమర్పణచేస్తూ జిల్లా డెవలప్‌మెంట్ బోర్డువారు, తదితర అధికారులు నల్లజర్ల సమితిలో జరుగు అభివృద్ధి కృషిలో అందించుచున్న సహకారమునకు ధన్యవాదములు తెలియజేసి మరియు 'డె పాగ్' పద్ధతిలో పరినాట్లు వేయించవలసినదిగా రైతులను కోరారు.

మహబూబనగర్ జిల్లాలో 262 చౌక దుకాణాలు

ధరలను అదుపులో పెట్టడానికి చర్య

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 1—మహబూబ్‌నగర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితిని ఎదుర్కొనడానికి ధరలను అదుపులో ఉంచడానికి 262 చౌక దుకాణాలను ప్రారంభించడానికి కలెక్టరు ఏర్పాటు చేశారు. ఇవి మొత్తం జిల్లాకు ఉనకరిస్తారు. మహబూబ్‌నగర్ పట్టణం మినహా మహబూబ్ నగర్ డివిజనులో 61 చౌక దుకాణాలు నెలకొల్పుతారు. నారాయణపేట డివిజనులో 57, గద్వాల 56, నగర కర్నూలు—57, మహబూబ్‌నగర్ పట్టణం—20ఉంటాయి. రెవిన్యూ కింద—11 ఉంటాయి.

ప్రతి దుకాణానికి నెలకు 35 క్వింటాళ్ల బియ్యం, 35 క్వింటాళ్ల పైలో, 15—20 క్వింటాళ్ల జొన్నలు యిస్తారు.

ప్రతినెల వేయి టన్నుల బియ్యం, వేయి టన్నుల పైలో, 500 టన్నుల జొన్నలు కావలసి ఉంటాయని అధికార్లు అంచనా వేశారు. ప్రభుత్వంవారు 500 టన్నుల పైలో, 300 టన్నుల బియ్యం విడుదల చేశారు.

262 చౌక దుకాణాలు కాక మహబూబ్ నగర్‌లోని ప్రభుత్వోద్యోగుల వినియోగ దారుల సహకార సంఘం పట్టణంలోని జనాభా అవసరాలను తీరుస్తుంది.

లవాసిల్దార్లతో సంప్రతించి రెవిన్యూ డివిజనల్ అధికారులు దుకాణాలు నిర్ణయం చేస్తారు. చౌక దుకాణాలను సక్రమంగా నిర్వహించడానికి రెవిన్యూ డివిజనల్ అధికారులకు అధికారం యిచ్చారు.

—:o:—

గుంటూరు సొసైటీలో పైర్ల విక్రయంలో అవినీతి : నిఘాబృందం దాడి

హైదరాబాద్,సెప్టెంబరు1:హైదరాబాద్ నగరంలోను, గుంటూరు పట్టణంలోను నిఘా బృందంవారు దాడులుచేసి బ్లాక్ మార్కెట్ వ్యాపారులనుంచి 1266 సైకిల్ పైర్లు, 592 ట్యూబులు పట్టుకున్నారు. ఎక్కువ ధరకు అమ్మేశారు.

గుంటూరులో, సిటీ వాణకందార్ల సహకార సంఘం మీద దాడి చేశారు. నిర్ణీతమైన రేటుకంటే మించిన ధరకు పైర్లు అమ్ముతున్న అమ్మకం దారును పట్టుకున్నారు. పిట్టలో కొనుగోలుదారు పేర్లు ఉదహరించలేదు. అదీ కాక 20 రూపాయలకు పైగా పైర్లు కొనే వారికి మాత్రమే పైర్లు విక్రయిస్తున్నారు.

దొంగ నిల్వలు, దొంగరవాణాల చేస్తున్నందుకుగాను నిజామాబాదు, కర్నూలు జిల్లాలలో అయిదుగురిని అరెస్టు చేశారు. 8000రూ. కిమ్మత గల బియ్యం పట్టుకున్నారు.

920 గ్రామాలలో పైరులు నష్టం

నల్గొండ జిల్లా పరిస్థితి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

నల్గొండ, సెప్టెంబర్ 1: అనావృష్టి కారణంగా నల్గొండ జిల్లాలోని 1129 గ్రామాలలోను 920 గ్రామాలు బాగా దెబ్బతిన్నాయి. వందలాది గ్రామాలకు మంచినీటి సౌకర్యం కూడా లేదు.

ప్రతి పంచాయతీ సమితిలో ఏదోఒక రోజు తక్కిడి శాసన సభ్యులను, శాసనమండలి సభ్యులను, సమితి అధ్యక్షులను అన్ని పార్టీల నాయకులు మొదలగువారిని కలసి, అనావృష్టి పరిస్థితిని తెలుసుకుని తీసుకోదగు చర్యలనిషయం కూడా తెలుసుకోదలచామని కలెక్టరు శ్రీ చంద్రమౌళిరెడ్డి పత్రికా విలేఖరులకు చెప్పారు.

నల్గొండ జిల్లాలో 15 పంచాయతీ సమితులు ఉన్నాయి.

అవసరమైన చోట్ల బావుల త్రవ్వడానికి తొమ్మిది తాలూకా ప్రధాన కేంద్రాలలో బోరింగ్ యంత్రాలు ఉంచడానికి ప్రయివేటు కంపెనీతో సంప్రతింపులు జరిపామని కలెక్టరు అన్నారు.

అనావృష్టి పరిస్థితులలో భారత సేవక్ సమాజంవంటి నిర్మాణాత్మక సంస్థలు ప్రజలకు తోడ్పడాలన్నారు.

1967 ఏప్రిల్‌లో ప్రభుత్వం 45 లక్షలు సహాయ కార్యక్రమాలకింద మంజూరు చేసిందని కలెక్టరు చెప్పారు.

అందులో 32 లక్షలు సహాయ కార్యక్రమాల కింద 7 లక్షలు వ్యవసాయ బావులు తోలు చేయడానికి వెచ్చించారు.

ఒకవారంలోగా వర్షాలు వస్తే పరిస్థితిని అధిగమించ వచ్చునన్నారు.

గోదాములలో 60 వేల క్వింటాళ్ల బియ్యం తదితర ఆహార ధాన్యాలు ఉన్నాయన్నారు. సెప్టెంబరు మొదటి తేదీ నుంచి 640 పంచాయతీలలో చౌక దుకాణాలు ప్రారంభిస్తారు.

సకాలంలో సహాయం చేయక పోతే ప్రజలు వలసపోయేపరిస్థితి గ్రామాలలో ఉన్నట్టు తెలుస్తున్నది.

రంపచోడవరంలో అభివృద్ధికార్యక్రమం

జిల్లా మండల సమావేశం

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 1 : రంపచోడవరం సమితి ప్రాంతంలో అమలులో ఉన్న అనేక అభివృద్ధి కార్యకలాపాలను జిల్లా అభివృద్ధి మండలి వారు రంపచోడవరం సమావేశంలో సమీక్షించారు.

వ్యవసాయంలో నూతన పద్ధతులను అమలు పరచడం ద్వారా అనావృష్టి పరిస్థితులను సర్పంచ్‌లు ఎదుర్కొనాలని సర్పంచ్ కార్యదర్శి శ్రీ కలా వెంకటరావు తెలియచేశారు.

చిన రమణయ్యపేట, పుడిపల్లి గ్రామాలకు విద్యుత్ విస్తరణ జరుగుతుందని విద్యుచ్ఛక్తి డివిజనల్ యింజనీరు శ్రీ వర ప్రసాదరావు చెప్పారు.

ఏజన్సీ పంచాయితీ సమితి ప్రాంతంలో గల వివిధ సీటి పారుదల పథకాల ప్రగతిని గోదావరి సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఆదినారాయణ వివరించారు.

విద్యుచ్ఛక్తిలో 12 ఆయిల్ ఇంజన్లను నెలకొల్పి సీలపల్లి వాగు నుంచి సీటిని లోడి వేయి ఎకరాలు సాగు చేయడానికి ఏరియా అభివృద్

దుర్భిక్షానికి తట్టుకున్న హైబ్రిడ్ జొన్న

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1: సి. ఎస్. హెచ్. హైబ్రిడ్ జొన్నరకం దుర్భిక్ష పరిస్థితులకు కూడా తట్టుకొని ఎకరాకు ఆరు నుంచి, ఎనిమిది క్వింటాల్స్ కరకు దిగుబడి యిచ్చింది.

వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ టి. వి. రెడ్డి ఈవిషయాన్ని నిన్న ఇక్కడ వెల్లడిస్తూ, నిరంతరం దుర్భిక్షానికి గురి అయ్యే ప్రాంతాలలో సి. ఎస్. హెచ్.—1 హైబ్రిడ్ జోవర్ ఆధిక్యతను ఈ ఏడాది దుర్భిక్షం తేట తెల్లం చేసినదన్నారు.

కర్నూలు జిల్లాలోని ప్రాంతాలలో డాక్టర్ రెడ్డి పర్యటించి వచ్చారు. ఈ ఖరీఫ్ పంట కాలంలో కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు పంచాయతీ సమితి ప్రాంతంలో 450 ఎకరాలలో హైబ్రిడ్ జొన్నసేశారని, ఇందులో 50 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు వున్నాయని, మిగిలినవి నిర్వాధార భూములని ఆయన చెప్పారు.

జూన్ 7—25 తేదీల మధ్య విత్తనాలు చల్లడం జరిగిందని, అప్పటినుంచి 125 మిల్లీ మీటర్ల వర్షం మాత్రం కురిసిందని ఆయన అన్నారు. మామూలుగా అయితే ఈ పంటకు 275 మిల్లిమీటర్లవర్షం కావాలన్నారు.

తాను పంటను పరిశీలించిన సమయంలో అది గింజకట్టే దశలో వున్నదని ఇక పది రోజుల్లో అది కోతకు వస్తుందని ఆయన చెప్పారు. హైబ్రిడ్ జొన్నతోపాటు వేసిన స్థానిక ముంగారీ జొన్న పంట ఎండి పోతున్నదని, దానివల్ల ఒక్కగింజ కూడా రాలదని ఆయన అన్నారు. హైబ్రిడ్ జొన్న ఎకరాకు ఆరునుంచి ఎనిమిది క్వింటాల్స్‌వరకు రాగలదన్నారు. మామూలు నీటి పారుదల సౌకర్యాలు వున్నప్పుడు ఎకరానికి 20 నుంచి 25 క్వింటాల్స్ పంట వస్తుందన్నారు.

రిజెకా, సెప్టెంబర్1: భారత నౌకానిర్మాణ సంస్థకై యుగోస్లావ్ నౌకా కేంద్రం 'ట్రెసినమాజ్'లో నిర్మించబడిన మోటారు నౌక 'నలంద' జలప్రవేశ మహోత్సవానికి యుగోస్లావియాలోని భారతరాయబారి శ్రీ కుమార్ అటల్ విచ్చేసారని తెలిసినది. యుగోస్లావియాలోనిర్మితమైన 41400 టన్నులు గల మూడు నౌకలలో యిది చివరిది.

విజయవాడలో ఆంధ్రఫిలింఛేంబర్‌వారు ఆగస్టు 31 న తేదీన ఏర్పాటుచేసిన సమావేశములో కేంద్ర రేడియో సమాచార శాఖమంత్రి శ్రీ కె. కె. షా ప్రసంగిస్తున్న దృశ్యం. ఛేంబర్ కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. రాజు, రాష్ట్రజల సంబంధ శాఖమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీని, కేంద్ర నీటిపారుదల మంత్రి డా. కె. ఎల్. రావును కూడా చిత్రలో కనవచ్చు

రాష్ట్రంలో పోలీసుల దమననీతికి లోనైన ప్రాంతాలు

సెప్టెంబరు 20 న ప్రతిపక్ష ఎమ్ పీల పర్యటన

హైదరాబాదు, సెప్టెంబర్1: రాష్ట్రంలో పెద్ద భూకామందులు, పోలీసుల అణచివేతకు గురి అయినట్లుగా చెప్పబడిన కొన్ని ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించేందుకు, ప్రతిపక్ష పార్లమెంటు సభ్యుల ప్రతినిధి వర్గం ఒకటి సెప్టెంబరు 20వ తేదీన ఇక్కడకు రానున్నది.

కార్యక్రమం వివరాలు త్వరలో ప్రకటితం కాగలవని శాసన మండలిలో అతివాద కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ ఎన్. ప్రసాదరావు పేర్కొన్నారు.

పర్యటన మూడు రోజులు జరుగుతుంది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఎస్. ఎం. జోషి (ఎస్. ఎస్. పి) త్రిదిబ్‌కుమార్ చౌదరి (ఆర్. ఎస్. పి) కొండవ్వన్ (డి. ఎం. కె.) టి. విశ్వనాథం (ఇండిపెండెంటు) గసోమ్ హోష్ (అతివాద కమ్యూనిస్టు) పి. రామమూర్తి (అతివాద కమ్యూనిస్టు) ఉండగలరని తెలుస్తోంది.

చెకోస్లావాకియా ప్రభుత్వంలో తీవ్రమైన మార్పులు

రష్యా ఆధీనులవేరకు పెక్కుమంది మంత్రులకు ఉద్వాసన జరిగే సూచన

ప్రాగ్, సెప్టెంబర్ 1:

చెకోస్లావాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రెసీడియంలోను, ప్రభుత్వంలోను తీవ్రమైన మార్పులు జరుగుతున్నట్లు తెలియవచ్చింది.

సోవియెట్ ఆక్రమిత సైన్యాల కోర్కెలకు అనుగుణ్యంగా ఈ మార్పులు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

కొత్త ప్రెసీడియంను ఎన్నుకొనడానికై చెక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంజరిపేందుకు మాస్కో అనుమతించింది.

పార్టీ మహాసభ వచ్చే నెలలో జరుగనున్న రాష్ట్రపక్ష విధాన నిర్ణయ సంస్థ అయిన ప్రెసీడియం అంతవరకు అవద్దర్మవిధులు మాత్రమే నిర్వహిస్తుంది.

రష్యాను సంతృప్తిపరచడానికై చెక్ ప్రధాని సెర్నిక్ పత్రికలపై తిరిగి సెన్సార్ విధిస్తూ మొన్నరాత్రి ఒక ప్రకటన చేశారు.

ప్రభుత్వ పునర్నిర్మాణంలో సమాచార శాఖ మంత్రి మిరోస్లావ్ గాలుస్కా, విద్యామంత్రి వ్లాడిమిర్ కాడ్లెక్‌లు పదవులనుంచి తొలగించబడతారని తెలుస్తున్నది.

ప్రెసీడియం సభ్యుడు, పత్రికల వ్యవహారాల అధిపతి అయిన శ్రీ సెస్టిమిర్ సిసార్ ప్రవాసంలో వున్నారు. ఈయనను పార్టీనుంచి బహిష్కరిస్తారని తెలియవచ్చింది.

పదవీభ్రష్టులు కానున్న మంత్రులలో దేశీయాంగ మంత్రి జోసెఫ్ పావెర్, విదేశాంగ మంత్రి జిరిహాజక్, ఉప ప్రధాని ఒటాసిక్‌లున్నారు. పావెర్, డ్యూబెక్‌కు సన్నిహితుడు, దేశీయాంగ శాఖ ప్రస్తుతం ఈయన ఆదీనంలో లేదు.

ప్రాగ్‌లో పౌర జీవితం మామూలు స్థితికి రావడంతో సోవియెట్ వ్యతిరేక ప్రచారం గల పోస్టర్లు క్రమంగా తగ్గిపోతున్నవి. కాని నగరంలోని కీలక ప్రాంతాలనుంచి సోవియెట్ టాంకులను కదిలించలేదు.

దేశంలో ప్రముఖ రచయితలను అరెస్టు చేసినట్లు వదంతులు వ్యాపించాయి.

వార్సా సంధి రాజ్యాల దండయాత్ర సమయంలో మరణించిన వారి పేర్ల జాబితాను స్వాబోడా అనే పత్రిక నిన్న ప్రకటించింది.

ప్రాగ్‌లో కర్ఫ్యూ

ప్రాగ్‌లో రెండురోజుల క్రితమే కర్ఫ్యూ తొలగించబడింది. కర్ఫ్యూ తొలగించిన తర్వాత రాత్రి సమయాలలో కాల్పులుగాని టాంకుల సంచలనంగాని జరిగినట్లు వార్తలు రాలేదు.

దేశంలో ప్రశాంతత ఏర్పడినందున విదేశాలకు వెళ్లిన చెక్ పౌరులు నిర్భయంగా తిరిగి రావచ్చునని చెక్ రేడియో నిన్న ప్రకటించింది.

వియన్నాలో సెలవు రోజులు గడిపిన అనేక వేలమంది చెక్ పౌరులు స్వదేశానికి తిరిగి వెళ్లడానికి భయపడుతున్నారని వార్తలు వచ్చాయి.

వియన్నాలో రాజకీయాశ్రయం కావాలని 553మంది చెక్‌పౌరులు కోరినట్లు ఆస్ట్రియా దేశీయాంగమంత్రిత్వశాఖ నిన్న ప్రకటించింది.

2078 మంది చెకోస్లావాకియానుంచి ఆస్ట్రియాలో ప్రవేశించారని, 7984 మంది ఆస్ట్రియానుంచి చెకోస్లావాకియాకు తిరిగి వెళ్లారని, ఆస్ట్రియాలో ప్రస్తుతం పదివేలమంది చెక్ టూరిస్టులు కలరని తెలియవచ్చింది.

యుగోస్లావియాలో 30 వేలమంది చెక్ టూరిస్టులు వున్నారు.

మతతత్వ ప్రచార నిరోధక బిల్లు

ఆంధ్ర ముఖ్యమంత్రితో శ్రీ చవాన్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1: మత దురభిమానాన్ని ప్రచారం చేయడాన్ని నిరోధించడానికి ఉద్దేశించిన ఆంధ్రప్రభుత్వ బిల్లుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డితో తాను మరొక సారి చర్చలు జరుపగలనని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఈ బిల్లు ప్రస్తుతం రాష్ట్రశాసన సభ ముందువున్నది. జాతీయ సమైక్యతా మండలి లక్ష్యించిన దాని కంటే తీవ్ర దోరణిలో ఈ బిల్లుకలదని సభలో ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

శ్రీ భూపేష్‌గుప్తా (మితవాద కమ్యూనిస్టు) నేరనిరోధక, ఎన్నికల శాసనాల సవరణబిల్లును పార్లమెంటు సంయుక్త కమిటీకి నివేదించే తీర్మానంపై మాట్లాడుతూ, ఆంధ్రప్రభుత్వం తలపెట్టిన బిల్లును ప్రస్తావించారు. పంజాబ్‌లో కూడా ఇటువంటి చట్టమే కలదని అందుచేత, ఆంధ్రబిల్లును వ్యతిరేకించాలని ఆయన చెప్పారు.

ఆంధ్రముఖ్యమంత్రి యిటీవల ఢిల్లీ వచ్చినప్పుడు తాను యీ బిల్లుపై చర్చించానని ఆయన మరొక సారి ఢిల్లీ వచ్చినప్పుడు వివరించగా చర్చలు జరుపుదామని హామీ యిచ్చారని శ్రీ చవాన్ చెప్పారు.

ఇరాన్‌లో భూకంపం

వాషింగ్టన్, సెప్టెంబర్1: ఈశాన్యఇరాన్‌లో నిన్న భూకంపం సంభవించినట్టు భూకంప సమాచార కేంద్రం ఇక్కడ తెలియచేసింది. ఈ భూకంపం, ప్రమాదం బాగా కల్గించేటంత తీవ్రతకలదిగా పేర్కొనబడింది.

ఈ భూకంపం భారత కాల మానం ప్రకారం సాయంత్రం 4—17 గంటలకు సంభవించింది. మెహరాన్‌కు సుమారు 390 మైళ్ళ ఆగ్నేయంగా యీ భూకంపం కేంద్రీకృతం అయింది.

ప్రాగ్, సెప్టెంబర్1: చెకోస్లావాకియాపై దాడిజరిపిన రష్యా, మరినాలుగు వార్సాసంధి రాజ్యాలను బహిష్కరించవలసిందిగా చెకోస్లావాకియా రచయితల పత్రిక "లిటరర్నీలిస్టే" నిన్న విజ్ఞప్తి చేసింది.

'సినిమాల అశ్లీలతను ప్రేక్షకులే వ్యతిరేకించాలి'

ఆంధ్ర ఫిలింఫాన్స్ సభలో రాష్ట్రమంత్రులు టి.వి.రాఘవులు,కొండాలక్ష్మణ్‌ల హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మంగళగిరి, సెప్టెంబర్ 1: "సినిమా ప్రజలకు విద్య నేర్పేదాలు రెండూ యున్నవి. ప్రచార సాధనం. శాస్త్రం ప్రసరింపచేసే పరం. ఇది మన సభ్యత, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేదిగా వుండాలి. చిత్రాల అశ్లీలతను పెంచేటందుకు చట్టం కన్నా ప్రజాభిప్రాయమే బలమైన సాధనం అని నిన్న ఇక్కడ ప్రారంభమైన ఆంధ్ర ప్రదేశ్ 7వ ఫిలింఫాన్స్ మహాసభలకు అధ్యక్షత వహించిన న్యాయశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు ఉద్ఘాటించారు.

సభలను ప్రారంభం చేసిన జన సంబంధ శాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అసభ్యతను నిర్వచించటం దాన్ని చట్టం ద్వారా నిరోధించటం కష్ట సాధ్యమని, అశ్లీల అసభ్యతలు నిరోధించేందుకు ప్రేక్షకులే ఒక వాల్‌పోస్టర్లలోని అసభ్యతను అసహ్యతను ఆయన నిశితంగా ఖండించారు.

శ్రీ రాఘవులు తమ ప్రసంగంలో "ప్రజల అభిరుచిని అనుగుణంగా చిత్రాలుండాలా? చిత్రాల కనుగుణంగా ప్రజల అభిరుచి వుండలా? అన్నది ఆలోచించాలి. సినిమా ప్రమాదకరమైన వ్యాపారం అనే సారు మాదిరి నిర్మాతలు యీ సాధనాన్ని స్వార్థ ప్రయోజనాల కోసరం ప్రజల్ని దోచుకునేటందుకు ప్రయత్నం చేయరాదు అని హితవుచెప్పారు.

"శాసనంవల్ల సంస్కరణ నిర్వహించ శాధ్యం కాదు. ప్రేక్షకుల అభిప్రాయమే బలమైంది. ఫిలిమ్‌ఫాన్స్ సభలు బాగా యోచించి తగు సూచనలు చేయాలి. ప్రేక్షకుడు వాడకం దారులాంటివాడు. అతను వద్దన్నది నిర్మాత ఇవ్వలేడని గ్రహించాలి అన్నారు.

శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ తమ ప్రసంగంలో అశ్లీలతను, వాల్‌పోస్టర్లలోని అసభ్యత ఆయన నిశితంగా ఖండించారు.

శ్రీ రాఘవులు తమ ప్రసంగంలో "ప్రజల అభిరుచిని అనుగుణంగా చిత్రాలుండాలా? చిత్రాల కనుగుణంగా ప్రజల అభిరుచి వుండలా? అన్నది ఆలోచించాలి. సినిమా ప్రమాదకరమైన వ్యాపారం అనే సారు మాదిరి నిర్మాతలు యీ సాధనాన్ని స్వార్థ ప్రయోజనాల కోసరం ప్రజల్ని దోచుకునేటందుకు ప్రయత్నం చేయరాదు అని హితవుచెప్పారు.

"శాసనంవల్ల సంస్కరణ నిర్వహించ శాధ్యం కాదు. ప్రేక్షకుల అభిప్రాయమే బలమైంది. ఫిలిమ్‌ఫాన్స్ సభలు బాగా యోచించి తగు సూచనలు చేయాలి. ప్రేక్షకుడు వాడకం దారులాంటివాడు. అతను వద్దన్నది నిర్మాత ఇవ్వలేడని గ్రహించాలి అన్నారు.

శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ తమ ప్రసంగంలో అశ్లీలతను, వాల్‌పోస్టర్లలోని అసభ్యతను

గుంటూరు జిల్లాలో తీవ్ర అనావృష్టి

మెట్ట తాలూకాల్లో పునాసపైర్లు పూర్తిగా నష్టం: మంచినీరు, పశుగ్రాసం కొరత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 1 : గుంటూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులకు గురిఅయినని. ఈ ఏడాది ఇంత వరకు వర్షాలు పడనందున పునాస పైర్లు పూర్తిగా ఎండిపోయాయి. పర్చూరు, నర్సరావుపేట, సత్తెనపల్లి, వల్లూరుప్రాంతాల్లో ప్రజలు కడవ మంచినీరు 30 పైసలకు కొనుగోలు చేసుకోవలసి వస్తున్నది. వినుకొండకు గత మూడు మాసాల నుంచి మంచినీరు సరఫరా చేయడానికి రోజుకు రు 800 లు ఖర్చు అయినట్లు తెలుస్తున్నది.

మెట్ట ప్రాంతాల్లో సర్వత్రా మంచినీటి ఎద్దడి, పశుగ్రాసం కొరత ఏర్పడింది. వ్యవసాయ కార్మికులకు పనులు లేక బ్యాంకులకు గురిఅవుతున్నారు. తెనాలి, రేపల్లె, బాపట్ల మొదలైన డెల్టా తాలూకాల నుంచి మెట్ట తాలూకాలకు పశుగ్రాసం లారీలపై సరఫరా జరుగుతున్నది. ధనిక రైతులు మాత్రమే హెచ్చుధర పెట్టి పశుగ్రాసం కొనగలుగుతున్నారు.

నాగార్జునసాగర్ కాల్వలలో సైతం నీటి మట్టం తక్కువగా వుంది. వున్న కొద్ది నీటిని కాల్వలకు మొదటవున్న రైతులు గండ్లు కొట్టి పొలాలకు నీరు పెట్టుకొంటున్నారు. కాల్వ పివారు భూములకు అసలు నీరు అందడంలేదు. వేలాది ఎకరాల్లో నాట్లు ఎండిపోయాయి. అనేక ప్రాంతాల్లో అసలు నాట్లు పడలేదు.

కాల్వలకు గండ్లు కొట్టిన రైతులపై ఇరిగేషన్ అధికారులు తీవ్ర చర్యలు తీసుకొని అందరికీ సక్రమంగా, న్యాయంగా నీరు సరఫరా జరిగేటట్టు చూడవలసిన అవసరం వుంది.

అద్దంకి ప్రాంతం

అద్దంకి ప్రాంతంలో అమ్మిలేరు ఛానల్ కింద సాగుచేయబడిన 5 వేల ఎకరాల వరిపంట ఎండిపోయింది. నీరు సరఫరా జరగటంలేదు. వర్షాభావంవల్ల అద్దంకి సబ్‌తాలూకాలో వారుమళ్లు పూర్తిగా ఎండిపోయాయి. అనావృష్టి ఫలితంగా వేలాది హరిజన క్రైస్తవులు మంచినీరు లభించక యిబ్బందులకు గురిఅవుతున్నారు. అమ్మిలేరు ఛానల్‌నుంచి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీరు లీసుకోడానికి వీలులేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయబడినది. అద్దంకి ప్రాంతంలో నాగార్జునసాగర్ కాల్వల త్రవ్వకం పనులలో వున్న కార్మికులకు ఈ కరువు రోజుల్లో నిర్ణయించబడిన కూలీకంటె తక్కువ యివ్వబడుతున్నట్లు తెలుస్తున్నది.

రాజుపాలెం సమితి

సత్తెనపల్లి తాలూకా రాజపాలెం సమితి ప్రాంతంలో అనావృష్టి ఫలితంగా పునాస పైర్లు ఎండిపోయి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని సమితి అధ్యక్షుడు శ్రీ యెర్రెడ్డు నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఏడాది నాగార్జునసాగర్ కాల్వలకు నీరువచ్చుట ఆలస్యమైనదని, అంతేగాక కాల్వలలో పుష్కలంగా నీరులేనందున నాట్లు వేయుటకు అవకాశం లేకుండా పోయిందని ఆయన వివరించారు. అనేక గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి ఏర్పడిందని వ్యవసాయ కార్మికులకు పనులు లేవని, వారికి ప్రభుత్వం ఉపాధికల్పించాలని శ్రీ నాగిరెడ్డి కోరారు. రైతులకు సబ్సిడీ పద్ధతిపై పశుగ్రాసం సరఫరా చేయాలని శ్రీ నాగిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రత్తిపాడు ప్రాంతం

ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రాంతంలో కొన్ని గ్రామాలకు బావులు లేనందున దాదాపు ఒక నెల నుండి త్రాగటానికి మంచినీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, పీసపాటి బండ్లపైన పొరుగు గ్రామాల నుంచి నీరు తెచ్చుకోవలసి వస్తున్నదని శాసనసభ్యుడు శ్రీ మన్నె చినసాగయ్య తెలియజేశారు. శ్రీ సాగయ్య ఇంకా అంటే ఏర్కొన్నారు : "గత ఏడాదివలె ఈ ఏడాది కూడా తొలకరి వర్షాలు కరువయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగానైనా కొద్ది వర్షం పడగా రైతులు ఆందోళనతో తృప్తిపడి పచ్చపెసర(పళుపులపేరక), జొన్న, వేరుశెనగ మొదలైన పైరు రువేశారు. వెంటనే వచ్చీరాని స్థితిలోనే అవి ఎండిపోయాయి. కొన్ని గ్రామాల్లో వాడుకొనుటకు కూడా నీరు కరువు అయింది.

"పశువులపేత కరువు అయినందున ఈ ప్రాంతమందలి పలువైన పశువులను డెల్టా ప్రాంతములకు తరలించి అమ్ముకొనవచ్చున్న పరిస్థితులు ఏర్పడినవి. ప్రభుత్వం చెప్పిన ప్రకారం నాగార్జునసాగర్‌నీరు వస్తుందని కొన్ని గ్రామాలలో రైతులు భూములు బాగు చేయుటకుపుకొనుటకు, దున్నుటకు, ఎరువులు ఎకరానికి రు. 600 లు ఖర్చు చేసినా నీరు అందక నిరుత్పాదకమవుతున్నాయి. సాగర్‌కాల్వల నుండి అన్నిప్రాంతములకు సమృద్ధిగా నీరు వచ్చునట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీ నాగయ్య విజ్ఞప్తి చేశారు.

ఉచితము

"తెలుసుకోద్దువి" అనేవున్నకొద్దీ సుఖం పెరిగిన కల్పతరువు. ఇది చదివితే మీజీవితాన్ని ఆనందమయం చేసే ప్రతిభ ప్రజ్ఞం నిస్తుంది ఆనందం లేని జీవితం వ్యర్థం. మీకు అంతు లేని ఆనందాన్నిచ్చే దీన్ని అప్పుడు చదవండి. పోస్టు ఖర్చులకుగాను రూపాయి తపాలబిళ్ళ పంపితే, రూ. 5 ఖరీదు గల యీ పుస్తకం మీకు ఉచితంగా పంపబడును. చదివేక మీకు నచ్చితే మిగతా రూ. 4 పంపండి. నచ్చకపోతే వాపసుచేయండి. దేశమేమి, విదేశమేమి అంధ్ర అనే ఎల్లెడలకు వ్రాయండి.

Swastik

టెలిఫోన్ల కొరత ఇప్పట్లో తీరదు

రాజ్యసభలో గుజ్రాల్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు1 : నిధుల కేటాయింపు చాలినంతగా జరుగలేదని, అందువల్ల దేశంలో టెలిఫోన్లకై ఏర్పడిన గిరాకీని నాలుగవ ప్రణాళిక ఆఖరులోగా తీర్చడం సాధ్యంకాదని, కమ్యూనికేషన్లశాఖ సహాయ మంత్రి శ్రీ గుజ్రాల్ రాజ్యసభలో చెప్పారు.

అయిదవ ప్రణాళిక తర్వాతకూడా చెప్పుకోదగ్గ కొరత ఉండి పోగలదని ఆయన అన్నారు.

పెక్కు ప్రశ్నలకు సమాధానమిస్తూ, తమ శాఖ కోరిన నిధుల విషయంలో ప్రణాళికా సంఘం లేదా, ఆర్థిక మంత్రిత్వ శాఖ చేయగల కేటాయింపుల విషయంలో తాము ఆశాభావంతో లేమని ఆయన తెలిపారు.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీలలో ఇతోధికంగా టెలిఫోన్లు ఏర్పాటు చేయడానికి ఒక బృహత్ కార్యక్రమం తయారు చేయబడిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఆర్థిక శాఖకు అందజేయడం జరిగిందని, నిధులు కేటాయించటం తనకు సాధ్యం కాకపోవచ్చునని ఆర్థిక శాఖ తెలిపిందని ఆయన వివరించారు.

లఘుసంస్థలలో ఆటోమొబైల్ పరిశ్రమల ఉత్పత్తి

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1: ఆటోమొబైల్ పరిశ్రమలోని విడిభాగాల ఉత్పత్తిలో 60 నుండి 80 శాతం వరకు చిన్నతరహా సంస్థలే ఉత్పత్తి చేస్తున్నాయని లఘు పరిశ్రమల అభివృద్ధి కమీషనర్ శ్రీ కె.ఎల్. నంజప్ప పేర్కొన్నారు.

చిన్నతరహా పరిశ్రమల కృషిపై జరిగిన సదస్సుకు ముందు ఆయన విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆటోమొబైల్ పరిశ్రమకు అవసరమైన 800 పరికరాలను ఉత్పత్తి చేసే 1200 సంస్థలు ఉన్నట్లు, తెలిపారు.

ఆటో మొబైల్ పరిశ్రమలో పెద్ద ఉత్పత్తిదారులను చిన్న ఉత్పత్తిదారులను ఒకచోట చేర్చటానికే ఈ సదస్సు ఏర్పాటు చేయబడినట్లు, ఆయన చెప్పారు.

చిన్నతరహా సంస్థల రంగంలో ఉత్పత్తి అయిన పరికరాలను గూర్చి ఆయన ప్రసంగిస్తూ ప్రపంచంలోని ఇతర దేశాల స్థాయికి ఇవి తీసిపోవని చెప్పారు.



గాంధి శతజయంతి సందర్భంగా వచ్చేసంవత్సరం జరుపబోయే గాంధిదర్శన్ ప్రదర్శనం నమూనాను శ్రీమతి గాంధి ఆగస్టు 29 న పరిశీలించారు.

సోవియెట్ దాడి: రుమేనియా భీతి

రాజకీయ పరిష్కారానికి కృషి: వార్సా కూటం దేశాలతో సంధికి ప్రయత్నాలు

బుకారెస్ట్, సెప్టెంబర్ 1 : "దండయాత్ర ప్రమాదాన్ని నిరోధించేందుకు తూర్పు యూరోపియన్ సంక్షోభానికి రాజకీయ పరిష్కారాన్ని రుమేనియన్ నాయకులు అన్వేషిస్తున్నట్టు ఇక్కడ తెలియవచ్చింది.

రుమేనియా తూర్పు సరిహద్దులలో పెద ఎత్తున సోవియట్ సైన్యం మోహరించి వున్నట్టు వచ్చిన వార్తల పట్ల రుమేనియా నాయకులు ఆందోళనచెందుతున్నట్టు తెలుస్తున్నది.

తమ దేశాన్ని ఆక్రమించుకొనడం జరగదని హామీ ఇచ్చే పక్షంలో 10 సంవత్సరాలమైత్రీ ఒప్పందం, సహాయ ఒప్పందాన్ని పునరుద్ధరించుకొనడంతో సహా సోవియెట్ యూనియన్‌కు మినహాయింపుల కల్పించడానికి రుమేనియా అధ్యక్షుడు నికొలెకౌసెస్కు సంసిద్ధత తెలిపినట్టు విశ్వసనీయవర్గాల వార్త వెల్లడించారు.

చెకోస్లొవాకియా నాయకత్వంలో కదిరిన ఒప్పందాన్ని పురస్కరించుకుని ప్రాగ్‌నుంచి ఆక్రమితసేనల ఉపసంహరణకు షరతులను గురించి చర్చించడానికి కమ్యూనిస్టుపార్టీల మహాసభను ఏర్పాటు చేయాలని వార్సాకూటం కమ్యూనిస్టు పార్టీ నాయకుల నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ యూరప్‌లో సేనల తులనామాన పరిస్థితి శాంతికి హామీ ఇస్తున్నదని 1939 సెప్టెంబర్‌లో జరిగిన సంఘటనలనుంచి మనం గుణపాఠాలు నేర్చుకోవలసి వున్నదని అన్నారు,

సోషలిస్టు శిబిరంనుంచి చెకోస్లొవాకియాను దూరం చేసే శక్తులు అడుగిడడానికి మనం అనుమతించరాదని ఆయన అన్నారు.

"చెకోస్లొవాకియా వ్యవహారాలలో మేము జోక్యం చేసుకొనగోరడంలేదు. అయితే విప్లవ ప్రతిఘాత శక్తుల ప్రచారానికి చెకోస్లొవాక్ శక్తులు తమ మిత్రులెవరో, శత్రువులెవరో ఏదో ఒకనాటికి తెలుసుకొనగలరు" అని ఆయన వివరించారు.

తూర్పు యూరోపియన్ సంక్షోభం మొత్తం పరిష్కారానికి చెకోస్లొవాకియా సార్వభౌమాధికారాన్ని పునరుద్ధరించడం ముందు రతఅని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

రుమేనియా ప్రకటించిన మినహాయింపులలో ఈ క్రింది అంశాలు కలవు : ఈ ఏడాది ఆరంభంలో గడువు ముగిసిన రుమేనియా — సోవియట్ ఒప్పందంపునరుద్ధరణ. రుమేనియా వార్సా కూటంలో సభ్యదేశంగా వుండగలదని క్రెమ్లిన్‌కు హామీ ఇస్తూ, వార్సా కూటంపట్ల విధేయతను లాంఛనపూర్వకంగా ప్రకటించడం.

నాలుగేళ్ల క్రితం ఆపివేయబడిన వార్సా కూటం సైనిక విన్యాసాలలో రుమేనియా సేనలు పాల్గొనడం. (అయితే ప్రస్తుతం రుమేనియా భూభాగంలో ఈ సైనిక విన్యాసాలు జరగరాదని రుమేనియా సూచిస్తున్నది.)

తూర్పు యూరోపియన్ దేశాలతో అధికంగా రుమేనియా వాణిజ్యం చేయడం. అభివృద్ధి చెందని దేశాలకు తూర్పు కూటం విదేశీ సహాయంలో రుమేనియా అధిక భాగస్వామ్యం వహించడ .

సోవియట్ రాయబారి అలెగ్జాండర్ బాసోవ్‌తో అగస్టు 24 వ తేదీన రుమేనియా అధ్యక్షుడు సెస్కు సమావేశం జరిపిన అనంతరం ఈ వారాంతంలో వార్సా కూటం దేశాల ప్రభుత్వాలకు ఈ సూత్రాలను సమర్పించినట్టు తెలుస్తున్నది.

చెకోస్లొవాక్ విప్లవ ప్రతిఘాత శక్తులను రుమేనియా సమర్థించినట్టు రష్యా, హంగరీ, పోలెండులు ఆరోపించినప్పటికీ రుమేనియా ప్రభుత్వం మౌనం వహించినట్టున్నది.

ఇది ఇలా వుండగా రుమేనియా సరిహద్దులలో సోవియట్ దళాలు కేంద్రీకరింపబడుతున్నట్టు వార్తలు వస్తుండగా, దేశంలో సాయుధ దళాల సన్నద్ధతను, వేలాదిమంది రుమేనియన్లకు సైనిక శిక్షణను పెంపొందించారు.

సైనిక స్థాయిలలో సాయుధ కవాతు నిర్వహించబడుతున్నది.

సోవియట్ సైనిక శకటాలు ప్రుటేనది వెనుకగా కదలిస్తున్నట్టు తూర్పు, ఈశాన్య రాష్ట్రాల పరిపాలన అధికారులకు రహస్య వార్తలు అందినట్టు తెలుస్తున్నది. గోగడ రుమేనియా ప్రాంతాలుగా వుండి యుద్ధంలో స్వాధీనం చేసుకొనబడిన మోల్డావియా, వెస్టరిన్ మోల్డావియాలో 15 నుంచి 27 వయస్సుల సోవియట్ సైన్యం వున్నట్టు కూడ వారి వార్తలు తెలుపుతున్నవి.

తూరు జర్మనీ విజ్ఞప్తి

బెర్లిన్, సెప్టెంబర్ 1 : చెకోస్లొవాకియాలోవున్న విప్లవ ప్రతిఘాత శక్తులను తొలగించడంద్వారా "పరిష్కారం చేసుకోవాలని" తూర్పు జర్మనీ విజ్ఞప్తి చేశారు.

తూర్పుజర్మన్ అధికార పత్రికగా పేర్కొనబడే "నీయుంగ్" పై విధంగా సూచించింది కాని, ఈ కార్యక్రమం ఎలా జరిగిందో పేర్కొనలేదు. ఇది ఇలా వుండగా తూర్పు జర్మన్ పెరిజిన్ చెకోస్లొవాకియాలో పరిణామాలనుగురించి ప్రచారాలుకొనసాగిస్తున్నది.

పోలీస్ విధాని ప్రకటన

వార్సా, సెప్టెంబరు 1— వార్సాకూటం జోక్యం పట్ల చెకోస్లొవాకియా "బగ్గలు పడిపోతున్నదని" ఏదో ఒక నాటికి తమను రక్షించిన దెవరో, తమను నాశనం చేయబూనినదెవరో గుర్తించగలదని పోలిష్ ప్రధాని జోసెఫ్ సిరాంకివిజ్ విస్పష్టంగా ప్రకటించారు.

పోలండ్‌కు వ్యతిరేకంగా నాజి దురాక్రమణ ప్రతిఘటన 29 వ వార్షికోత్సవం సందర్భంగా

చిన్న పరిశ్రమల అభివృద్ధి చర్యలు

ఫక్రుద్దీన్ అహమద్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 : చిన్నతరహా పరిశ్రమలకు మార్కెటింగ్ యంత్రాంగం సంపాదించడానికి నిధులు కేటాయించవలసిందని, పారిశ్రామికాభివృద్ధి శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖను కోరనున్నదని పారిశ్రామిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ మొన్న ఇక్కడ తమ శాఖ పార్లమెంటరీ ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశంలో చెప్పారు.

చిన్న పరిశ్రమల రంగంలో ఉత్పత్తికి ఇప్పుడు పెక్కు వస్తువులు ప్రత్యేకింపబడినవని ఆయన ఈ సమావేశంలో తెలిపారు.

చిన్న పరిశ్రమల రంగం విస్తరణకు తమ శాఖ గైకొన్న పెక్కు చర్యలను ఆయన వివరించారు.

చిన్న పారిశ్రామికులకు ఈ ఏడాది 75 కోట్ల రూపాయల మేరకు ఋణాలు ఇవ్వడానికి వాణిజ్య బ్యాంకులను ఒప్పించడం జరిగింది.

చిన్న పరిశ్రమలకు ముడి పదార్థాలు ధారాళంగా లభించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేయబడుతున్నవని ఆయన చెప్పారు. 1966—67 లో ఈ రంగం కోసం 78 కోట్ల రూపాయల విలువైన ముడి పదార్థాలు దిగుమతి చేసుకోబడ్డాయి.

చిన్నతరహా పరిశ్రమలు రాష్ట్రాలకు సంబంధించినవి గనుక, ఈ రంగం అభివృద్ధికి ఇతోధికంగా పెట్టుబడి పెట్టవలసిందని రాష్ట్రాలను కోరడం జరిగింది. పంజాబ్, మద్రాసు, మహారాష్ట్ర తమ అభివృద్ధి బడ్జెట్‌లో 3 శాతం దీనికోసం కేటాయిస్తున్నారు.

చిన్నపరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువుల ప్రమాణాన్ని మెరుగుపర్చడానికి గాను ప్రయోగశాలలు, పరీక్షా శాలలు నెలకొల్పే విషయాన్ని మంత్రివర్గం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు.

న్యూఢిల్లీ,ఆగస్టు 31 : మద్రాసురాష్ట్రం పేరును 'తమిళనాడు'గా మార్చు చేసేబిల్లును నేడు లోక్‌సభలో దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రవేశపెట్టారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో చక్కెర విధానంపై సమీక్ష

జగ్‌జీవన్‌రాం వెల్లడి: దీర్ఘకాలిక శాశ్వత చక్కెర విధానం అసాధ్యమని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: సెప్టెంబరులో జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో చక్కెర విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సమీక్షించబడుతుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న యిక్కడ చెప్పారు.

ఉత్తర భారతదేశానికి చెందిన చక్కెర శ్రామికుల సంఘాల సభలో ప్రసంగిస్తూ, ఈ విధానంపై ముఖ్యమంత్రుల అభిప్రాయాలను కోరుతూ తాము ఈ వరకే లేఖలు వ్రాశామని ఆయన తెలియచేశారు.

చక్కెర పరిశ్రమ, చెరకు ఉత్పత్తి పెక్కు సమస్యలను ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో శాశ్వత, దీర్ఘకాలిక చక్కెర విధానం రూపొందించడం కష్టమని ఆయన అన్నారు

చక్కెరపై పాక్షిక కంట్రోలువల్ల అనిశ్చిత స్థితి, అసమానత్వాలు ఏర్పడుతున్నవి గనుక చక్కెర ఉత్పత్తి, సరఫరాలపై పూర్తి కంట్రోలు విధించాలన్న కోరికనుప్రస్తావిస్తూ కంట్రోలు, కంట్రోలురద్దు రెండింటిలోను లోపాలున్నవని శ్రీ జగ్‌జీవన్‌రాం పేర్కొన్నారు.

వచ్చే ఏడాదికి అనుసరించవలసిన విధానం విషయంలో తాముకూడా అంధకారంలోనే వున్నామని కేంద్రమంత్రి చెప్పారు. చెరకు, చక్కెర సమస్యల తుదిపరిష్కారం ఉత్పాదక శక్తి, రాలుబడి పెరుగుదలపై ఆధారపడి వుంటుందని ఆయన న్నారు. ప్రభుత్వం సైగాక, పారిశ్రామికులు, చెరకు రైతులు, కార్మికసంఘాల మీదకూడా యిది సాధించే బాధ్యత వున్నదన్నారు.

చెరకు అధికరాలుబడి రకాల అభివృద్ధికి ఉత్తర భారతంలో ఒక పరిశోధనాశాఖ నెలకొల్పాలని కార్మిక సంఘం చేసిన సూచన ప్రస్తావిస్తూ, ఈ విషయం పరిశీలించబడుతుందని ఆయన చెప్పారు.

పత్తి మద్దతు ధరలు

68-69 సంవత్సరానికి 2 నుంచి 5 శాతం పెంపు: ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్1: 1968—69 సంవత్సరానికి పత్తి మద్దతు ధరలలో గత సంవత్సరపు ధరల కంటే రెండు నుంచి అయిదు శాతం పెంచటం జరుగుతుందని ప్రభుత్వం నిన్న ప్రకటన చేసింది. ప్రస్తుతంవున్న ప్రత్తిధరల కంట్రోలు తొలగింపు విధానం కొనసాగ గలదని కూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

ప్రత్తికి సంబంధించిన యీ కొత్త విధానం రేపటి నుంచి అమల్లోకి రాగలదని వాణిజ్య శాఖ ఒక పత్రికా ప్రకటన లో తెలియచేసింది.

ఐక్య అరబ్ రిపబ్లిక్, సూడాన్‌లనుంచి ద్విపాక్షిక ఒప్పందాల క్రింద 250 వేలబేళ్ళ ప్రత్తిని దిగుమతి చేసుకొనే ఆలోచన కలదని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

ఇవికాక మరో అయిదు లక్షల బేళ్ళ ప్రత్తి దిగుమతిచేసుకునే అవసరం వుంటుందని అంచనా వేశారు. ప్రపంచ మార్కెటులో కొనుగోలు చేయటం ద్వారా ఈ అవసరం గడువుకొనటం జరుగ గలదని తెలుస్తోంది.

—:o:—

సభలు—సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ఖండసారి చక్కెర ఉత్పత్తిదార్ల సంఘసమావేశం సెప్టెంబరు 2ఉదయం 10 గంటలకు హోటలు మనోరమలో జరుగుతుంది. ఖండసారి పరిశ్రమ ఎదుర్కొనే చిక్కులు చర్చనీయాంశం.

విదేశాల్లో భారత్‌పై వాస్తవ ప్రచారం

పారిశ్రామికులు, వర్తకులకు ఉపప్రధాని మొరార్జీ దేశాయ్ సలహా

బొంబాయి, సెప్టెంబరు 1: "ప్రతి భారతదేశపు వాస్తవ స్వరూపం ఏమిటో, భవిష్యత్తులో ఏమి యివ్వగలరో విదేశాలలోని తమ స్నేహితులకు, సాటివారికి తెలియజేయవలసిందని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న భారత పారిశ్రామికులకు, వర్తకులకు సలహా యిచ్చారు.

"భారతదేశపు స్వరూపాన్ని అయోమయంగా, వక్రంగా వారికి ప్రదర్శించ" వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

బాన్—జర్మనీ వాణిజ్యమండలి వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ, విదేశాలలోని ప్రత్రికలవల్లగాక, ప్రభుత్వ విధానాలన్నీ తప్పేనని విమర్శించే భారతీయ వర్తకులు, పారిశ్రామికులవల్ల విదేశీయులకు భారత్ వక్రరూపంలో కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

విదేశీ పారిశ్రామికులు, వర్తకులు, భారత్‌లోని తమ సాటివారికన్నా ఎక్కువ తులనాత్మకంగా భారత్ సమస్యలను అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు.

నిరాశావాదాన్ని విసర్జించి, దేశభవితవ్యం, ఆర్థిక అభివృద్ధిని గురించి వాస్తవికమైన ఆశాభావాన్ని సంతరింపజేసుకోవలసిందని ఆయన వారిని కోరారు. తప్పనిచూడడంచేస్తే, సర్వనాశనం ఎప్పటికీ సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్, రాష్ట్రఆర్థికమంత్రి శ్రీ ఎస్. కె. వాన్‌కేక్, భారత్‌లో పశ్చిమజర్మనీ తాత్కాలికరాయబారి డాక్టర్ వెర్నర్ మొదలైన ప్రముఖులు కూడా ఈ సభకు హాజరైనారు.

ఎగుమతి సంస్థలు, తాము సంపాదించిన విదేశీమారకంలో కొంతభాగాన్ని అమ్మకం పెట్టుబడులకోసం అట్టేపెట్టుకోనివ్వాలని వాణిజ్యమండలి అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తిని శ్రీ దేశాయ్ తిరస్కరించారు. వర్తకులు ఏవిధ సడ్డలుద్వారా విదేశీమారకాన్ని దాచిపెంచే దురాచారాన్ని రూపుమాపాలని తాము కృతనిశ్చయంతో వున్నామని ఆయన అన్నారు. ఇలా దాచడం దేశప్రయోజనాలకు హానికరమని, అలా చేసేవారికి తాము పాటం నేర్పబోతున్నామని ఆయన ప్రకటించారు.

వర్తకులు విదేశాలకు వెళ్లడానికి విదేశీ మారకం విడుదలకు సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం యిటీవల సడలించిందని శ్రీ దేశాయ్ చెప్పారు. దీనినింక సడలించేది లేదని ఆయన అన్నారు.

పన్నుల నిబంధనలు కూడా సూక్ష్మీకరించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

విదేశీ సహకార ఒప్పందాల విషయంలో ప్రభుత్వ విధానం స్పష్టమేనని, జర్మనీతో సహకారంవల్ల భారత్‌కు ఎంతో ప్రయోజనం చేకూరిందని ఆయన అన్నారు. రూర్కెలా ఉక్కుఫ్యాక్టరీ భారత్—జర్మనీ సహకారానికి ఒక చిహ్నమని ఆయన చెప్పారు.

జర్మనీకి భారత్‌నుంచి పన్నులు ఎగుమతికాగల సుంకాల సంబంధ సమస్యలు త్వరలోనే యిరువురూ తొలగించాలని శ్రీ దేశాయ్ కోరారు.

పారిశ్రామిక సహకారం, వర్తకం ఉభయ దేశాలకు ప్రయోజనకరంగా వుండాలని ఉపప్రధాని చెప్పారు. సహకారాన్ని యింకా బలపరిచేసి, క్రమంగా పెంచడానికి యీ సహకారం జరగాలన్నారు.

రూపాయల చెల్లింపుల పద్ధతిలో తూర్పు ఐరోపా దేశాలతో వాణిజ్యంపై చిక్కులను ప్రస్తావిస్తూ, భారతదేశం తన ఎగుమతుల ద్వారా దిగుమతులకు డబ్బు చెల్లిస్తున్నందున ఈ పద్ధతి ప్రయోజనకరమేనని శ్రీ దేశాయ్ చెప్పారు.

గార్‌వేర్ నైలాన్ చేపవల పురికి ఆమోదిత పంపిణీదారులు:
ఆంధ్ర ఫిషర్‌మెన్స్ సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్, జె. 286 విజయవాడ-3 (ఆంధ్ర ప్రదేశ్)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S Radhakrishna at the Andhra Patrika Press. Gandhi Nagar. Vijayawada-3. Editor : S. Sambhu Prasad Phone : Vijayawada 5667. 5226.